UNIVERSAL
LIBRARY
OU_204533
UNIVERSAL
LIBRARY

# సర్వమధురము

ఆశుకవితా వినోద విద్వాన్
కొప్పుకొండ వేంకటసుబ్బరాఘవ కవి, B.A., L.T., B.Sc, P.O.L.

ది జ్యూపిటర్ ట్రేడింగ్ కంపెని,
174, రాసప్పచెట్టి వీధి,
పార్కు టౌన్, మదరాసు.

ప్రథమ ముద్రణము :
డిసెంబరు, 1943.

సర్వస్వామ్యములు ప్రచురణకర్తలవి.

ధర 12 అణాలు.

ది జ్యూపిటర్ ప్రెస్ లిమిటెడ్, మదరాసు.

# విజ్ఞప్తి

కేవల కల్పనాకథలు కృత్రిమరత్నము, లాద్య సత్కథల్
వావిరిఁ బుట్టు రత్నము, లవారిత సత్కవికల్పనా విశే
షావహ పూర్వవృత్తములు సానలఁదీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్రకథగా నొనరింపుము నేర్పు పెంపునన్.

అను విద్యానిధియైన శ్రీకృష్ణదేవరాయాధిపతి వాక్కునకు వేయి వరహాలు పోసినను కొఱువగాదుగదా! ఆ వాక్కునకు గౌరవము నొసంగినవాఁడు రామరాజ భూషణుఁడగు భట్టుమూర్తి. ఈ మహనీయుఁ డీ నూతన మార్గమును ఘంటాపథమొనరించి యనేకుల కట్టి నవీనపథమును బట్టించి ప్రోత్సహించి యాహ్లాదపఱచి యందలమెక్కించిన మహాశయుఁడు. సనాతనాధునాతన దృక్పథములు వేఱుగదా! కాని అధునాతన కవికృతములు సైఁతము పండితపామరాదరణమును జెందుచున్నవి. ఆ నవీన పంథానెక్కిన దీ సర్వమధురము. ఇందుఁ గథాభాగమంతయుఁ గల్పితమే. సర్వమధురమని నామధేయ మిడుటకుఁ గథాభాగము పద్యముల పోకడలు మధురములగుట కారణమనఁదగు.

కథానాయకుఁడు భాస్కరేశ్వరుఁడు. కథానాయిక పద్మిని. ఇందుఁ దామరపువ్వునకును సూర్యునకునుగల తారతమ్యము చాల వఱకుఁ దెలియుచుండును. మొదటి పద్యము వస్తునిర్దేశము సేయుచుఁ గథాభాగము సాగింపఁబడినది. ఇది విషాదాదిగను మంగళాంతముగను నుడువఁబడినది, కష్టసుఖములు వరుసఁగఁ దెలుపఁబడినవి.

కథాసారము—ప్రాజ్ఞగ జంబూద్వీపమునకు రాజు భాస్కరేశ్వరుఁడు. అతనిభార్య పద్మిని.' ఈతఁడు రాజ్య మేలుచుండ

నేకో యొక యుద్ధంబున నీతని రాజ్యమంతయు దక్షిణ జంబూద్వీపమునకు రాజైన సులోమభూపాలునిచే హరింపఁబడినది. పద్మిని భయపడి రాజ్యమును విడిచి దక్షిణ సముద్రతీరంబున నొకవనంబునఁ గాకిని శుకి యను చెలులతోఁ గూడ నుండెను. భాస్కరుం డేదియుం దోఁచక యొక వనమున విహరించుచుండెను.

దక్షిణ జంబూద్వీపమునకు రాజు సులోముఁడు. అతని భార్య మాగధియగు సింధూరిక. సులోముఁడు వనితా వ్యామోహంబునఁ ద్వరగా దివంగతుఁడగునని నారదునిచే విని మాగధి తగినవృత్తి నవలంబించి, నారదునివలన నొక మంత్రంబుఁ బడసి గంగాకూలంబునఁ దపంబుచేయుటకు ననేక సఖులతో నేఁగెను.

మాగధి పుష్పములు కోసికొని వచ్చుటకయి కలువకంటి యను తనచెలికత్తె నొకదానిని భాస్కరేశ్వరుండుండు వనమునకుఁ దెలియక పంపెను. ఇంతలోఁ జపల యను నింకొకర్తుకవచ్చి భాస్కరుని సమాచార ముగ్గడింపఁగా మాగధి తన పతివ్రతా మాహాత్మ్యమును నూని రాత్రుల చరించు తన గూఢచారులను బంపెను. ఆ వనితలు రాత్రిలో మిక్కిలి చులకనఁగా నాతనిఁ జాలదూరమునఁ బశ్చిమోదధిలోఁ బడవైచిరి.

ఆ భాస్కరేశ్వరుండు పశ్చిమ సముద్రతీరంబునఁ బడి తిరుగుచుండగా నొక బ్రాహ్మణుఁడు తన్నుఁ గాపాడవలయునని వేఁడుకొనెను.

ఆ బ్రాహ్మణుని వృత్తాంతము—వేఁటకాఁడు గల యరణ్యమునం దీ బాఁపఁడు వారికందఱకును వారి తేనికినిఁ గులబ్రాహ్మణుఁడుగా నుండెను. నీచులు వారివారిగుణముల విడువఁజాలరు. నీచజాతియందు జన్మించిన యా వేఁటకాఁడు మిగుల దుండగములు చేయుచుండిరి. ఈ పాఱునిభార్యం జెనకుచుండిన యొక బోయవానింగని యా బ్రాహ్మణుఁడు దండంబుంబూన నాతెండును బరువిడిచనియె. తదనంతరము ప్రసంగవశంబున తేఁడు బాఁపని బోయల యకృత్యం

బుల గుఱించి యడుగ నాతండు వారింగూర్చి చాలనిష్ఠురపుఁబల్కులు పలికెను. అంత నా గోడమఱుగున నిదంతయును వినుచుండిన నొకఁడు భయం బింతయైనను లేక పయింబడియె. అటుతరువాత నచ్చటి బోయలందఱతనింగొట్టి తరిమివైచిరి. పాఱుం డడలుగదురఁ గాననంబున నేఁగుచుండ మఱొక్కఁ డటులనే మర్దించెను. అట్టితఱి భాస్కరేశ్వరుండు వానింగాంచి యచటి మండగేంద్రు మట్టుపెట్టి మరల నాతని నాతనిస్థానంబున నిలిపి తన ప్రేయసింజూడ వచ్చుచుండెను. ఇంతలో శుకి యను చెలి వచ్చి సుశ్లోకుండు వచ్చి పద్మినిం జెనకినట్లు పలికెను. అది సత్యంబని రాజును నమ్మి త్వరగాఁ బద్మి యుండు నెలవునకుఁ బోయెను. అప్పుడాతండు పద్మముఖంబుననుండి గండుతుమ్మెద వచ్చిపోయెనదని విని మఱింత మండిపడసాఁగెను; ఎన్ని ప్రత్యయంబులు పలికినను నమ్మకుండెను. కాకిని చెప్పినతరువాత నాతండు నమ్మికగలిగి భార్యతో సుఖంబుండెను.

ఇట్లుండ నొక శుభదినంబున నాపద్మిని గర్భంబున సుపుత్రుం డుదయించెను. అతని పేరు హాస్కరుండు. ఆ సాయంబుననే దాక్షిణాత్యభూపాలు దగ్గఱనుండి యుత్తరము వచ్చినది. ఆ యుత్తరమునం దాతనికి రాజ్యంబిచ్చునట్లులను దన్ను శీఘ్రముగా విజయం చేయుఁడని యాహ్వానించినట్లులను నుండెను. అంత సంతోషముతోడఁ గాంతాలలామయుఁ, జెలులును, గుమారుండును, భాస్కరేశ్వరుండును దాక్షిణాత్యుని సమీపించిరి. ఆతండును నానందముతోఁ బత్నీద్వితీయుఁడై వచ్చి తేనిం దోడితెచ్చి యర్ధాసనంబిచ్చి మఱుసటి దినంబునఁ బ్రాజ్ఞగ జంబూద్వీపంబునకు నాతని రాజుగాఁ జేసెను. అదిమొదల లయ్యొడయఁడు పుడమి ననేకవర్షంబులు క్షామచోరవ్యాధిడాంబర భయంబులులేక పాలించెను. తరువాత నతనిసుతునిఁ దద్రాజ్యంబునకు రాజుం గాఁ జేసి తాను దపోవనంబున కరిగి విష్ణుసాయుజ్యముం జెందెను.

హాస్కరుండును తనకీర్తి లోకంబునందు నిండఁ బ్రజాపాలనంబు సేసెను. ఇయ్యది కథాసారంబు.

ఇందలి దోసంగులవిడిచి పండితజనమండలి “హంసోఽహి క్షీరమాదత్తే, తన్మిశ్రా వర్జయత్యపః” అన్నట్లు నిర్దుష్టంబులంగాని యానందింతురుగాక!

“హేమ్న స్సంలక్ష్యతే హ్యగ్నౌ, విశుద్ధి శ్శ్యామికాఽపివా” అన్నట్లు పండితులముందఱఁ బడినది గాన దీని మంచిచెడ్డలు తేఁటపడఁగలదు.

“మందః కవి యశఃప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతా” మ్మను నుడి మేరకు నేను మందుఁడనైనను గవి యశస్సును గోరుచున్నాఁడను. అపహాస్యమును జెందకుండునట్లు మన్మానసోడుపమును దరింపఁజేయుదురుగాక యని పండితమండలికి నమోవాకంబుల నిడుచున్నాఁడను.

“రసప్రసరనిర్భరా కవిగిరాం ప్రసారాః పరం
ముదం విదధతే హృది ప్రమది మభాజికావ్యామృతైః

# స్తుతి.

శ్రీతో నొప్పునెసంగి శేషఫణిపైఁ జెల్వొంది బృందారకుల్
చేతోమోదముతోడఁ గొల్వఁగ వినిశ్చింతాత్ముఁడై యోగని
ద్రాతంద్రామల ముద్రపూని దరహాసాంకూరముల్ మీఱు వి
ఖ్యాత బ్రహ్మముఁ గొల్తు నచ్యుతు సముద్యద్భక్తి నిండారఁగన్. ౧

కలియుగదేవతా సుఖ సఖప్రకర ప్రవిఖండ మండితా
కలియుగదేవతా నిజముఖ ప్రవిభాసి విభావిదారకా
కలియుగదేవతా జనజగల్లలనా గళసూత్ర భేదకా
కలియుగదేవతా తవ సగంధ సుమాంజలితో నమోనమః. ౨

హృదయంబునందుఁ జేరిన యాఁకటికి నీచు
పనులఁ జేయుచు కష్టపడెడువారు
భోగించు భోగుల భోగభాగ్యము లెంచి
గ్రుక్కిళ్లు మ్రింగెడు కుటిలమతులు
కుక్షింభరత్వంబు గుంభితంబుగ నన్న
మొంగ్లైనఁ బెట్టిన నీడ్చువారు
ప్రాణగొడ్డములైన పనులు సాహసమునఁ
బరవిత్త హరణకై జరుపువారు
చీమకునుగూడ నొక గింజ చెదరనీక
యీఁగకై మెతుకు నొక్కటి నేయరారు
ధనముఁగాచెడి దయ్యాలఁ దరుమువారు
కలియుగంబ! నీ బంట్లనఁగారె వారు. 3

జారచోరాదిధూర్త విహార భూమి
దైన్య కార్పణ్య ధనలోభ దాంభికులకు
ననధిగతశాస్త్రు లనధీతు లలసమతులు

పరమపాతకులై యహంభావ పటిమఁ
గలియుగంబ! నీ ప్రాపును గాంతురెపుడు. ౪

లోకము నాదరించి జనలోకము సాదరనైక ధర్మ వి
ద్యా కమనీయసంపదల నందఁగఁజేయఁగ నీకు మ్రొక్కెదన్
నీ కరుణాకటాక్షములు నెమ్మివహించినఁగాదె సత్య వి
ఖ్యాకములౌను శౌచనియమావళి వేదపదార్థజాలముల్. ౫

కలియుగమా! నినుం దెలియఁగా వశమానె భవద్విచేష్టితం
బులు గనమాదృశుల్ గలుగఁబో రహహా! యిదమిత్థమంచు నో
చెల! యెఱుఁగంగరాని నరు చెంతనచేర్చెదు భోగభాగ్యముల్
చెలఁగఁగఁ గూపభేకములు చెందొవవాసన నేరవేర్చునే. ౬

అక్కటికంబుమాని హృదయాంతరసీమ విసంబుసేర్చి స
మ్యక్కలితోక్తులం బలుకునట్టి పయోముఖహాలకుంభముల్
చక్కని సాధువంచకులు సచ్చరిత ప్రవిదూరగులున్ సదా
పక్కణవాసులుందురు విపర్యయమైన త్వదీయ బోధలన్. ౭

మంచి తియ్యని పల్కులన్ మాటనున్న
తేటతెల్లంబు మొగమున దివ్యదృష్టి
చూచునంతనె మనమునఁ జొచ్చు పెక్కు
యోచనాలెన్నొ మార్వల్క నుత్తనవ్వు.' ౮

ఎంచరు ధర్మకార్యముల నెంచరు పెద్దల గౌరవాళిఁ దా
మెంచరు దేవతావితతి నెంచరు శాస్త్రసమంచితోక్తులన్
ఎంచరు పండితోత్తముల నెంచరు మంగళ శౌచపద్ధతుల్
కించనులైనవారల కకించనధర్మము లేవగింపులే. ౯

హరహృదయపద్మసద్మాం
తరవిహరద్భృంగ దితిసుతప్రదరముఖో
త్కరభంజన సురరంజన
పరమనిరంజన జవంజవప్రదరహారీ. ౧౦

# సర్వమధురము

జయహాయపఠన

సిరులనిరవొందువిరుల ఝంకరణములను
మధుర మకరంద తుందిలమానసంబు!
యేల! మధుపంబ! త్రిమ్మరియెదవు నీవు
నాదుమానసమలజడి నడయుచుండ. ౧

నీదురటనంబు మృదుపుష్పపాదపముల
చెంతనేకాక మాపొంట్ల చెంతఁగూడఁ
జేయఁ బ్రారంభమిడ నేమిసేయుదానఁ
గప్పురంపునలకసు మొగ్గకసికలపను. ౨

నీపవృక్షములెంతయు నెగడెఁ బుష్ప
ఫలముల; వినోదమొదవించుపాండు సైక
తముల విహరించు మలయవాతంబు గాంగ
వారిశీకరములఁ గనుపండువుగను. ౩

ప్రియునిఁబాసిన సన్నెఁచఁ బ్రీతియగునె,
పుష్పవతులైన మల్లెలు పొన్నలుండఁ?
జంద్రుఁ డంభోజములఁగాక సరభసమునఁ
గలువవేచుకతినునె తాఁ దెలిసితెలిసి. ౪

మధుప ! నీయునికియేడ, నావిధమదేడ !
పెద్దగొడ్డేఱు నడుమున విచ్చిపాఱు ;
గొప్పవృక్షాలు లోష్టంపు గుట్టలడ్డ
గించినను నెట్లు సొచ్చితి గిరివనమును. ౫

అల్లదే పూఁచె మాధవి యలరెఁ దావి
బొలుపుఁగాంచెను సంపెఁగ పుష్పధూళి
ముకులపునెఱుఁజోటులు మేల్మిరంగు
పూఁతతో వసంతంబులఁ బొలిచిరిపుడు. ౬

ఏగుమా ! వారిఁగూడుచు స్వేచ్ఛనుండి
కాలయాపనమొనరింపఁ గాలమిదియ ?
చక్క నీటు మిటారించు సారసాక్షి
తరళసౌందర్యలహరిలోఁ దిరుగరాదె. ౭

నాదు మదిఁ గూర్మిఁ బొడమెడు నాథుఁబాసి
పెక్కునాళులు చనియెను బెద్దతలఁపు
లే హృదంతరమునందున నిరవుకొనియెఁ
బాసిపోరాదె నీచేష్ట లీసు గొలిపె. ౮

అమలమధురంబు లౌగాడ్పులానియాని
మహితమకరంద నిష్యందమాధవీల
తాకుడుంగ విహారంబుఁ దారసిల్లి
రాఁ గతంబేమి యీప్రాంత రాలగవికి. ౯

పొంచి తోడెవ్వరుండరంచెంచఁబోకు
కాపుగానున్నవారిదె కాక శుకము
లొక్కటన నిన్నుఁ గాంచినఁ జక్కఁజదిమి
పట్టి బంధింతురెట్టేని పట్టుదలఁకు. ౧౦

సరకుగొన కీవు నను దారఁ జనకుమిట్లు
సరస మది నీచపాత్రత విరసముగద !
నాదునాథుని రాకయు నాకుఁదెలుప
వచ్చుచున్నది శుక సఖి పాటిపొమ్మ. ౧౧

ఏను బద్మిని యని నీ కదెట్టుదెలిసెఁ
దెలిసి యేచురతిన మనంబొలసె నెట్లు
మనసుపుట్టియు రాగంబు గొనబుమీఱెఁ
బ్రకృతిమృదుదేహ తాపంబు పడయుసరియె. ౧౨

విరులయెకిమీడ ! తలిరుల సరులజొంప
ముల సమంచిత సుమమంజరుల ననేక
లీలల విశేష వాక్స్ఫూర హేలలమరఁ
దిరుగుమిఁకవచ్చెఁజెలి కను మురువుదోఁప. ౧౩

పతి యమాయకుఁడిప్పుడే వచ్చుఁగాన
నీదు రాకడతెలిసిన నెగడుఁ గోప
మునను ; జాగేలచేసెదు మూర్ఖపగిది*
సాధులకునేరముంజేయఁ జాల దనఘ ! ౧౪

దక్షిణోదధి తీరంబు ధవళసైక
తముల విహరించు మలయవాతములజాడ
నన్నుడించి శుకాళి యాక్రందనమును
జేయఁగా నెట్టులేఁగెనో చెప్పరాదు. ౧౫

అమితమృదుల శిరీష పుష్పాంతరముల
గండుమీఱుచువిరహుల గుండె జల్లు
రనఁగ ఝుమ్మనినాదంబు నమరఁజేయు
గండుతుమ్మెద పొదమాటు గనుము వేఁగ. ౧౬

సర్వమధురంబు నీగాన చతుర రచన
మదియె వెగటాయె నా యెడ సదయహృదయ!
అక్కటకమేది తలదిమ్ము నెక్కొనంగఁ
దుమ్మెదలదిమ్ముగా దిది యెమ్మెగాడ. ౧౭

అటుచనన్ మందపవనంబు హర్మ్యమీఁదఁ
దోడుపడు; నీదురాకకుఁ దొంగిచూచు
పద్మముఖులల్లదే కాంచి హాస్యమియ్య
గందవోడిచల్లె సుమరాజి; కమలనాళ ౧౮

కబళచంచూపుటంబులఁ గలకలార
వంబు సలిపెను రాజహంసంబులజత;
శుకము తెల్లని మామిండ్లుపెకలుచు తఱి
కొఱె మధువల్లి; పికిభర్త కసరెఁ గొసరె. ౧౯

హరిణి నిద్దురవోవుచు సరిగ హరిణ
పృష్ఠభాగంబుగోఁకెను ప్రేమమించ;
మీకులంపుమిటారులు మెలఁగఁదొడఁగఁ
గపట! నీకన్ని శుభసూచకాలు వొడమె. ౨౦

తొవచెలికాడ! నీకుమది తోయజముఖ్యములందుఁగల్గె; నా
ధవుఁడరుదెంచె; నీపయిన తథ్యము నామదికింపువుట్టు; ద
ట్టవిషయమేవగింపును ఘటించును; ప్రేమతొలంగిపాఱు న
ట్లవుగద ధీరతా గుణమునందినవారల కెందుఁజూచినన్. ౨౧

అడుగడుగో యొడల్ చెమర నత్యరుణాయతనేత్రరాగుఁడై
వడిఁ జనుదెంచె; నిక్కము భవద్విరహంబునకంతరాయ మి
య్యెడ నికనిల్వఁగావలవ దెయ్యెడకేనియుఁబొమ్ము కానలోఁ
దడఁబడెఁ బాణిపాదములు తత్తరిలెన్ హృదయంబుభీతిచేన్. ౨౨

అని బిత్తరి వలుకఁగ నా
మనసిజపటుజవనిపాతమార్గణనికరం
బనియతభంగి చకాచక
సునిశితముగ నాట నతఁడు చొక్కి కడంకన్. ౨౩

గెంటని ప్రేమతోడ గమకింపఁదలంపఁగ రాగమొప్ప వా
ల్గంటిగిరుక్కునందిటిగెఁ గ్రక్కున దక్షిణనాయకుండు పూ
వింటిసరాలుతాకునను బిత్తరిమీఁదిచరాలు కోపముం
గంటుగొనం బిరాలున వికారముచెంది చరించెఁ దన్మహిన్. ౨౪

అంతట దీర్ఘరాగుఁడయినట్టి యుదీర్ణభుజప్రతాపుఁ డ
త్యంతరుషాకషాయిత దిగంతరుఁడై చనుదెంచెఁ బద్మినిం
బంతములాడఁగాంచెఁ దనివారెడిసంతసమొప్పఁ బద్మినీ
కాంతుఁడు ధీరశాంతుఁడు సుఖప్రదరాంగలతానుసంగతిన్. ౨౫

పతిచనుదెంచినాఁడని తపంబునెపంబిడి మోముదమ్మిదయం
దతిమొగమోటముంగలుగ నంతఁ వసంతస రూపరేఖసం
తతినెగడొందె మాసినవిధంబియెట్టులొ గాసిచెందెఁ బూ
సతికిఁక నింతదంతయనఁజాలని ప్రేమ సరాలుగట్టినన్. ౨౬

రాగముమైకొనం గమలరంగమునందున మిన్నరేఖికా
నాగతప్రేమబంధమున నవ్యతరంబుగఁ జేరఁగాంచి యో
యాగమధుర్య! సర్వగుణ! హా! చనియెం బలునాశలాత్మలో
నాగతియేమిచెప్ప విను నాదగుసంగతి నీటుపోకడన్. ౨౭

మలయమారుతమున మెలఁగి మలఁగి సమంచి
తవినూత్నరాగవైభవముగాంచి
గండుతుమ్మెదతేనిఁ గసరి విసరినఁబోక
వడి నంట బంధసంబంధమెడలి

పరభృతవిరుతంబు లఱవఱగా హృద
యం బగల్చ వనాలయంబునొచ్చి
సలలిత నవకుసుమలతావితానము
లందు దైన్యత్య సంప్రాప్తినంది

కలయఁగాంచితి విభుఁడ నీకమ్రరూప
విభవసౌభాగ్యగరిమంబు వేయినోళ్లఁ
దెలియఁ బలుకంగ నేర నీలలితచతుర
వచనరచనాపటుత్వంబు వరలమదిని. ౨౮

మీరటు దక్షిణాంబుధిసమీపమునన్ నను డించి సత్వరం
బారఁగఁబోయి చేసినదియంతయు నాకు సవిస్తరంబుగాఁ
గోరికలీనఁదెల్పుఁడని కోర నతం డను నాదరంబు నిం
డార వచోవిజృంభణలహర్యు సమంచితరీతిఁ గ్రాలఁగన్. ౨౯

ఏఁదగఁదెల్పఁగావలయునేని వినందగుఁ బల్కువాఁడ నే
నాదరమొప్ప బ్రాహ్మణుని యాగమనంబునఁ బూసగ్రుచ్చిన
ట్లోదళితాంబుజాక్షి ! యతఁడూర్పులవెల్లిఁ గలంగి తెల్పఁగా !
నాదట వానికష్టముల నప్పుడపాపెడు వేడ్కనేగితిన్. ౩౦

ఆతఁడువోయియుగ్రవనమందు సదామృగమాంసఖండ సం
ఘాతనిమగ్నమానస వికారనిషాదుల ఘోరరూపవి
ద్యోతితరూక్షనేత్రుల మహోదరకాయులఁగానుపించి య
త్యాతతదైన్యుఁడై యొదిగి యచ్చటనుండఁగ జ్యాకిణింకిణీ
ధూతసమస్తసంధిపుట దూసరితాంగులఁజేసి వెండియున్. ౩౧

వారలు వేఁడ లంకయను వారిధిసీమకు నంపి యచ్చటన్ .
గ్రూరతలేకయుండుఁడని కుచ్చితవృత్తిని బ్రాహ్మణాళి నిం
కేరినినైన హింసలకు నెక్కఁగఁజేయకుఁడంచుఁజెప్పి యా
పాఱునియింటికిన్ జన సభక్తికుఁడై యతఁడిచ్చెఁబాద్యమున్. ౩౨

వానిబహూకృతుల్ హృదయపద్మము కందళితంబు సేయ స
మ్మానపురస్కరంబయిన మానసమందున నాకు సంతసం
బూనఁగ, "బ్రాహ్మణోత్తమ! సమున్నతభావుఁడవైన నీకు న
జ్ఞాననిషాదసంగతము గల్గుట కెయ్యది కారణంబొకో"! ౩౩

అని యడుగంగ నాతఁ డిటులంచు సముచితరీతిఁ బల్కె: "నో
ఘననిభ! యేనిషాదకులకర్త పురోహితుఁడన్ సమున్నతా
వనకరుణాతరంగిత సుభావుఁడు చిన్నతనంబునుండి న
దనుపుచునుండి పైతృకముఁ దద్దయుఁ జేయుచు నాతఁ డిట్లనెన్. ౩౪

"వీరతిదుర్మదాంధులు విభీతమనస్కులు నేనువృద్ధుఁడన్
మీరలుగొప్పవారలు సమీపమునన్ వసియించు తజ్జన
స్వారసికత్వముం దెలియ నాడుఁడు: వారికి మీకుఁ జెల్మియుం
జేరికయున్నదే! కలుగఁ జేయరె కష్టములీసు పెంపునన్". ౩౫

అన నతఁ డిట్లనెన్ "నృప! మహావికృతంపు విచేష్టితంబులన్
బనివడి చేయుచుందురు సబంధుయుతంబుగఁ బాలువారలన్
గనికరమేఁది కష్టములకారణమై కలిగింతు: రర్భకాం
గనలఁ బొరింబొలింతు: రడికావనిపల్కినఁ జంపఁజూతురే!. ౩౬

ఎలనాగ నాదుభార్యను
వలఁగొని యొకవేఁటకాఁడు బాధించి మనం
బలమట పెట్టఁగఁజూచితి
నిలువందగదిందు వీరి నిర్దయరతికిన్. ౩౭

ఎక్కడ మంచియూరు, నది, యీశ్వరభక్తియు, దేవళంబు స
మ్యక్కలితం బదెంతయును మంచిది: నిల్వఁగఁ జోటు: దానియం
దక్కట! క్రూరకర్ముఁ డొకఁ డల్లవసించిన ధర్మపద్ధతుల్
చొక్కియడంగిపోవు నదిచోద్యము! చీడ హరింపదే తరున్. ౩౮

మొన్నటిరేయి లేప యొకమూలపరుండి కనుల్ముగుడ్చనా
సన్నయెలింగియెట్లొయొకసందునొనర్చి గృహంబులోపలన్
జిన్నగవచ్చి తన్వియెడచెంది సుఖించుచునుండ దండముం
బన్నుగఁ బూనితిన్; వెడలఁబాఱఁగనాతఁడు గాంచి తెంతయున్. ౩౯

ఏఁపున వేఁటకాఁడు విలునెత్తిభుజంబుననుంచి కామసం
ప్రాపితమానసుండయి విరక్తివిహించినవాఁడవోలె నీ
ప్రాపునుగాంచనుండునిట వానినిదగ్గఱఁ జేర్పకుండ ని
ష్టోపినయట్లు మర్త్యసమున్నతదేహునిఁజేయుఁ డుద్ధతిన్''. ౪౦

అన నాకాననవాసి గోడమరుగం దట్లుండియాలించి వా
క్యనితాంతంబునఁ గ్రోధఘూర్ణితమనస్కప్రక్రియాలోలుఁడై
తనువీక్షించి యిదేరబాపఁడ! యిటుల్ సత్యంబసత్యంబుగాఁ
గనినావెంతటివాఁడవంచుఁగినియంగావచ్చెనింకొక్కఁడున్. ౪౧

ఆతఁడు వచ్చి,ఛీ! తెలియదా మిముఁబోంట్ల విచేష్టితంబు లిం
కీతఁడు బుద్ధిమాలి నిను నందనఁజేర్చికొనెన్; మఱెవ్వరీ
రీతిగ వృశ్చికంబునకుఁ బ్రేమతొ పెత్తనమిత్తురే; యచే
పో తగనట్టివారికల పుట్టునువుండు మహోన్నతస్థితిన్. ౪౨

అరరే యింతటిలోననెంత కపటాహంభావముంబూనిచే
ర! రమాసన్నిహితంబుగల్గ పటుమాయల్ రంజిలెన్ నీకు ఛీ!
కరటీ! చేర్చినవాఁడు మూఢుఁడిదిగో కాశప్ప రంగప్ప సిం
గరమంగప్ప నినున్ వడిన్ బిదిమి చంపన్ వచ్చిరి ప్పద్ధతిన్. ౪౩

అని కత్తు లీటె లంబులు
గొని పాఱునిపైనఁబడుచుఁ గొట్టి పరుమఁగా
ఘనదైన్యవృత్తి బాపఁడు
కనులన్ బాష్పంబు లురలఁ గంపితపదుఁడై. ౪౪

"దిక్కులు తోఁపలేదు: కనుదృష్టి యొకించుకయేని గానరా
దక్కట! మందబుద్ధియయి యట్టిటుచూడక చెప్పినందునన్
గ్రక్కునఁ గాలపాశము తగంబయినుర్కె నిఁకెట్టు లీతటిన్
దిక్కెవరియ్యెడన్, నిలువనేరఁ, దపించె మనంబు దేహమున్. ౪౫

ఎప్పుడుగాని చెట్టల నిఁకెవ్వరికైన మనంబునెంచ: నే
నెప్పుడుగాని మంచిపనులేనియు నెవ్వరికేరిఁ గూర్చియుం
జెప్పను బుద్ధి! బుద్ధి!" యని చెంపలువైచికొనెన్; నిషాదు స
ర్వప్పునుగాంచె; నాతఁడతిరావుఁడుగాన నహంకరించి తా
నప్పుడ చేతికట్టుపడినంది పయింబడె; బ్రాహ్మణుం డటన్. ౪౬

హోరనియేడ్చుచున్ వికటహుంకృతనాదములాలకించి లో
మీఱినభీతిఁ గుడ్చుచు సమీపపదస్థులఁ బిల్చుచున్ మహో
గ్రారుణలోచనంబుల ననాదర తర్జనగర్జ నెంతయుం
దూరుచుఁ దల్లడిల్లె; నటుదోఁచును బ్రక్కయెఱుంగకాదిసన్. ౪౭

ఒడలు చెమర్చె, భీకరరవోక్తులకున్ మనమాకులించె, దం
డడి కనులెఱ్ఱఁబాఱెను: పదంబులు పాణులు భీతిఁ గుడ్చుచున్
వడఁకఁగసాఁగె; మేను పటుపాటనిపాతనవిక్రియారతిన్
సడలుచుఁ బూఁచె మోదుగులచందముదోఁపఁగఁ బాలువానికిన్. ౪౮

మనసున నూహపూనదు; సమంచితవస్తులఁ జూపరాదు; కా
లునుగరపెత్తరాదు; మెయిలోన నశక్తి; యొరుంబిలంగనో
రునుదడమాడుఁ; దాఁపడువిరోధికృతంబులఁ దల్చి యూర్పువె
ల్లినిఁగడు వెక్కసంబు మదిలేచినదుఃఖము బాలువాఱఁగన్. ౪౯

విధికి నెంతయు దూఱుచు వెఱ్ఱివోలెఁ
బలుమరేడ్వ నిషాదుఁడు పాఱిపోయె
వీనితోనేమిపందతో బీరమనుచు;
బీరువును గాంచ నటుగాదె వీరునకును. ౫౦

ఈపాటునియాగడమున
కాపొంతలనుండు వ్యాధగణములు చనియెఁ
ఛీ పిష్టపేషణం బని
యేఁపున బాపలిటుహోని నీఁగుదురనుచున్. ౫౧

అంత నాబెల్లి యేడ్పు తనంతఁ బోయెఁ
గనులనీరేడ కేఁగెనో కాంచరాదు
హృదయవేదనమటుమాయ మదిగ నయ్యె
నంగములనొప్పు భయమెట్టు లడఁగెనొక్కొ!. ౫౨

అప్పు డటు నిటు గలయంగ సరసి చూచి
పరుగిడఁగఁ గాంచి, "బాపఁడా! భయ మదేల ?
రమ్ము నీకేను సాయంబు సమ్మతించి
పలికెదను జెపుమ నీపేరు పరులు గలరు. ౫౩

మున్ను నేఁగాదె భూసురముఖ్యులకును
సాయమొనరించి ధన్యుఁడై చాలకాల
మేలితిని నేల మూఁడుభాగాలువరుస:
భాస్కరేశ్వరు నన్ను సంపద్విశేష
వినియెఱుంగదె కలనైన వేడ్కనైన. ౫౪

ఏలకో కాలమవిలంఘ్యవృత్తినుండ
నిట్టులైతిని నమితిరూక్షేక్షణ దశ
ఘోరకాంతారసంచారకారుఁడగుచు
భార్యతోఁ గష్టభాజియై పరఁగవలసె. ౫౫

ఆనఁగాలేనియిడుమల నందెఁగాదె
సత్యవర్తి హరిశ్చంద్ర చక్రవర్తి
కొలఁది యిడరానికష్టాలఁ గొలిచెఁగాదె
సత్ప్రవర్తనుఁడా నలచక్రవర్తి. ౫౬

కాలచక్రంబదెంతేసి ఘనులనైనఁ
గ్రిందుమీఁదును మీఁదును గ్రిందుఁజేయు
మిడిసిపడరాదు మనకింత మేల్మియంచు
నెట్టివారలకైనను నెప్పుడైన. ౫౭

అనఁగఘాసురుఁడిట్టు లంపరసి యతని
"భాస్కరేశ్వర! యెన్నాళ్ల పరమభాగ్య
మెప్పటికిఁ గల్గె దర్శన; మెవనికైనఁ
గలిమిలేములు కావడికడవలుగద! ౫౮

మీప్రహర్షవిలాసముల్ మేముగన్న
విన్నదియుఁగాదె; మీబోంట్లు విపినమందుఁ
దిరుగరాదెట్టు; లీరీతిఁ దెచ్చిపెట్టె
హాతవిధి" యటంచుఁ దనకపట సతఁడునెప్పె. ౫౯

చెప్ప విని వానికిట్టులు చెప్పితఁగద
తెలిసినదె నీకుఁ బ్రేయసి! తెలియవలఁతో
యనఁగఁ గనుసైఁగఁ జేసిన నాపఁ డనియె
సరసమధురవచోవిలాసములు నిగుడ. ౬౦

నీదుచెలిమాగధిసమాధి నిష్ఠనుండి
కలువకంటినిఁ దనచెలిఁ గామదేవు
నర్చనకుఁ బాలుచెమ్మనియంపె నప్పు
దగ్గఱకువచ్చి చపల యుల్లుగ్గడించె. ౬౧

"తెలియదా భాస్కరేశ్వరుఁ డొలసితిరుగు
వనమదియటంచు నీ పతివ్రత మహాత్మ్య
బలముఁగని గర్వ మగుచెత్త కలికి యిట్లు
కలువకంటినిఁ బంపఁగా నలరె బుద్ధి. ౬౨

ఇదియుఁగా కాతఁ డొకదినం బేకహేలఁ
దిరుగు చల కలువకంటినిఁ జెలిసి బలిమిఁ
బట్ట నేఁబోయి విడిపించివచ్చితిఁ గద !
వచ్చెనా యతఁడు నీచెలి వాడిపోవు." ౬౩

అనిచెప్పన్ విని లేమ యిట్లనియె, "నట్టాతండు నిర్భీకుఁడై
చనునేఁ జూరముగాక! నాదువ్రతముల్ సత్పాత్రతాయోగ్యతం
గనునేనిన్ మదభీష్ట భర్తయెడ సంకల్పంబు నాకున్న నా
యనఘంబైన పతివ్రతాత్వమున సర్వాధీశుఁ డచ్చోటికిన్
జనఁబోకుం డెడుఁగాత మన్నిశితరీసంరుద్ధమార్గుండునై." ౬౪

అని పిడుగువంటి శపథంబు జనులు కలఁగ
నఖిలభూతంబులదరఁగ నద్రు లురల
జలధులల్లాడ నక్షత్ర నమితియెసలఁ
జేయుఁ జీఁకటితిరుగుడుల్ చెలఁగియార్చె. ౬౫

అటుచనుదెంచి, "మాతరో! వియత్తటిను త్తలపాటుసేయుమే
మిటురటనంబులన్ జెలఁగ నెవ్వఁడు కీడువొనర్పఁజూచె
దుర్ఘటపటుశౌర్యపాటవముఁ గాంచియు హృత్తటమూనకున్నె మా
కటులెవరైననేమి వికటాయితనేత్రమరీచి రోచులన్. ౬౬

పడి మముఁబంపుమా చెడుగువచ్చెను వానికి నిప్పుడేఁపుమై
జలనిధులన్ గులాద్రులను జయ్యనదాఁటి యహంకరించి వీ
రిడినొకదెబ్బతోడ నదరించి నిశాచరమూర్తులైన మీ
యెడ నిఁక వైరమొప్పదని యేర్పడఁ గొట్టెద ముగ్రరూపులై. ౬౭

చెపుమా యెవ్వఁడు కీడొనర్చె మహిళా! సింధూరికా!" యంచు వా
రపు డయ్యుగ్మలి నట్టె వేఁడఁ, "జెలులారా! మీకుఁ జెప్పంగ నే
మిపలం; బాతఁడు భాస్కరుండు మిముఁ జెండింపన్ సమర్థుండు భూ
మిపుఁ జెండాడెడి చండశౌర్యమున నమ్మేటిన్ విజృంభింపరే." ౬౮

అనుడుఁదదాజ్ఞమేరకు ననంతబలంబులతోడనేఁగి మా
ర్గాన లలనావినీలసుమకోమలతాళి శిరోజకోటియుం
డున జగదేకవీరుఁడు కనుల్ వెలియుంగనులేక చీఁకటిం
గొనుఁకుచు వారిపాదశతకోటిహతుండయి పశ్చిమాంబుధిన్. ౧౯

పడి మహాకాయుఁడగుటచే నొడలనరుణ
కాంతులడరఁ బిపుక్కనఁగలయదిశలఁ
గాంచి కనుదృష్టిసారించి కపము తెగచి
లేచినిలుచుండి "ఏకినాట మేఁచిదోఁచు. ౨౦

వనమదేకాదె! మత్తన్వి చనిసచోటు
అఖిల కుసుమవితానలతాకరంబు
మధుపఝుంకారపూరితమారుతంబు
సారసారావమేదురసారసంబు. ౨౧

అనుచు నొరచక్కి బోవుచు నరుణనేత్ర
యైన సిచెరిఁగాంచిరి ననుపమాంగి
యది యిటుల్ వల్క పక్షిణుం డట్లు వచ్చి
నిన్ను గారించుచున్నట్లు నన్ను జూచి. ౨౨

మఱియు సింధూరిక సమాధి గుఱియొనర్చి
భర్త యల్పాయువై పాప భవమువలనఁ
జచ్చునని తెల్పెఁగా నబ్జజాతసూతి;
యందుచేఁ దత్పదాంబుజధ్యాయియగుచు. ౨౩

ఒదిగి నిలుచుండి భయభక్తి లొప్పఁ బైఁట
కొంగు నడఁకువఁజేర్చి సత్కులజుఁడైన
భర్తప్రాణంబు నిలుపవే పరమదయను
నంచు మాగధివేఁడఁ దా ననియె సతికి. ౨౪

లేమ ! యీమంత్రరాజంబు సమములైదు
వఱకు గంగాతటంబునఁ బతిమొగమును
జూడకుండ జపింపుము చోద్యముగను
శీఘ్రమే ఫలప్రాప్తియుఁ జేకుఱుఁ దుది. ౭౫

అని యంతర్ధానంబును
పనివినియె; సులోమవిభునిఁ బ్రార్థింప నతం
డనుమతియీఁగను మాగధి
చని గంగాకూలమందు జరుపఁగ నిష్ఠల్. ౭౬

తగుపనుల్ సేయ సకియలదండు కోట్ల
కొలఁదులగునేర్పుమీఱెడు వెలఁదులేఁగి
యామెతోఁజేరి గంగయందమరఁ బర్ణ
శాల నిర్మించి పరిచర్య సలిపి రెలమి. ౭౭

అంత నాసులోముఁ డతివపైమరులేచి
యలరుఁదూపులకును నలరి కలఁగి
యలసిసొలసిమలసి యతివలద్దముసెప్పఁ
దిరుగు మత్తుపగిది వరలుదరుల. ౭౮

ఏమిచేయవచ్చు నీ నీచు నెట్లేఁగు
వాఁడవయ్య మీకుఁ బలుకవచ్చి
తన్వికలయవస్థఁ దథ్యంబ పల్కాతి
ననఁగ వెంటనంటి యతిరయమున. ౭౯

చేరితినిగాదె నినునేను'' శీఘ్రగామి
యగుచు నని చెప్పఁ బద్మిని యట్టె నవ్వి
తెలియదా సకులపలుకులు తెచ్చిపెట్టు
వారలేకాక వారల వాక్కులేల ?. ౮౦

నమ్మఁగావచ్చునే జవరాంధ్రపలుకు
లొక్కటైనను నందులో మిక్కుటముగఁ
చెలులవాక్కులువట్టివి చెప్పనేల ?
సకులమాటలు వేన్నీళ్ల మూటలుగద ! ౮౧

అంచు భాస్కరుకేల్దనదైనకేల
నమరిచి దృగందగొస్తనీహారిలతల
పందిరులమించు చిన్నియుప్పరిగలోని
కలనఁ గొంపోయెఁ బద్మినీ హర్మ్యమును. ౮౨

అల యొక చంద్రకాంతశిలయందు సముంచితరీతి సంతసం
బొలయఁగఁ దత్సఖీమణుల నొప్పుగఁజూచుచు వారిగానలీ
లలువినుచున్ సరాగరసలాలిత షట్పదనాదమాధురిం
జెలఁగిరివార; లెంతకిటుచేకుఱెఁ గర్మము మీఱ శక్యమే. ౮౩

ప్రేమయెచూవె లేముఘనభేదమొసర్చు లతాపనంబునన్
భామినితోడ శృంఖలితనైకమనోజవినోదలీలలన్
గాముఁడుగాఁడె బంధములు క్రమపిధానతురత్వమేర్పడన్
నీమమొనర్చుజాణఁ డది నెగ్గుటకెవ్వరికేని సాధ్యమే. ౮౪

అంతభాస్కరేశ్వరాహ్లాద సంభావ
నాదికంబుమీఱ నబ్జనేత్ర
కౌతుకంబుతోడఁ గడకంటిచూడ్కుల
నలరఁజేయ నతఁడు వలికె నెలమి. ౮౫

ఎవ్వఁ డటు నిన్ను గారించె నివ్వెఱపడఁ
దెల్పు మంభోజనేత్ర ! మత్ప్రీతిలతిక !
యసమబాణశిఖాతతి నెసఁగుఁ గాని
యసమ మద్బాణశిఖలఁదా నెసఁగ నగునె ?. ౮౬

మద్భుజాటోపమెవ్వని కద్భుతంబు
వొడమ హృదయంబుపగిలించి యొడలిప్రేవు
లఱుతఁ దగిలించికొని యనాయాసపటిమ
రణధరారేణువెగఁజిమ్ము గుణముప్రోఁత. ౧౭

అని మనమున జనియించిన
కనదనల నదీప్రవాహ ఘటసదరీ పూ
ర్ణనిర్యదంబు ప్రసరణ
మన రౌద్రంబొడలనిండి యులఁ బైకుబుకన్. ౧౮

కలికి చివుక్కునఁ జిలుకల
కొలికి తదక్షీక్షణంబు గొంకక కని స
ల్లలిత ఘనలంఘనంబున
నల నిలిచి కటాక్షవీక్షణాంశువు లొప్పన్. ౧౯

ఇటు తగునయ్యా! చెప్ప మునునేనదియుంతయు దబ్బరంచుని
చ్చట వివరింపలేదె? సరసత్వమునన్ బరదారఁ దాఱఁగా
విటుఁడొకఁడాగమించి మఱి వెళ్లఁగగుండెలు సీలుగాదె? మీ
రటుతిరుగంగనేఁ గులజనయ్యును వేశ్యవలెన్ జరింతునే. ౨౦

అదిగాక మారుతాఖ్యుం
డిదె మద్రక్షకులిఖించి యిచ్చినరక్షా
సదమలబంధము; పరులను
నదిచేర్చునె? చంపకుండ నజ్ఞానుఁడవే? ౨౧

నిన్నుగాకొరునాసించి యున్నయెడల
నింతవఱకిచ్చమెయిపోయి యెన్నినాళ్లొ
గడచియుండును; సాక్షులు గలరునాకు
నలరువిండ్లును, శుకి, పికి, యళులబాలు. ౨౨

వారినొకదాని కఱదలు వర్ణ్య లగునె ?
వినఁగఁ దగునెవ్వరెటులాడ వినినతోడ
వేగపడరాదు! వివరింప వెఱవుదోఁచు
సత్యమిది కల్లయిదియని సాధువెఱుఁగు. ౯౩

వివరణములేక సదసద్వివేకగరిమఁ
జెంద కవసరపడఁ బనిచెడునుగాదె ?
సత్పథంబును దప్పిన సతి పితృపతి
సదనమునయందుఁ దద్భట విదళితయగు. ౯౪

సహృదయంబును సుహృదుండు సమ్మతింప
నరయువారికి నఖిలంబు నకలుషంబు
నాదుహృదయంబుఁ దెలియ; వేనాఁటికింకఁ
దెలియుఁబో నీకునెంతటి తెలివిగలదు ! ౯౫

అబ్జినీమానసానురాగాభివృద్ధి
యర్కసంపర్కమునఁ దక్క నగునె యొంట
నబ్జినీమానసానురాగాభివృద్ధి
యర్కసంపర్కమునఁ గాక యగునె యొంట. ౯౬

భాస్కరేశ్వరు నొల్లకే పార్థివు నొరు
నభిలషించెదనేని హంసాంశుచరణ
యామవతి నోఁము నొల్లక యన్యు నొకనిఁ
గోరుకొని యుల్లసిల్లు సంకుచితలీల. ౯౭

ఆశ్రితులకెల్ల మీకరం బభయ మిడును
ఘోరదుర్వారసారశతారఘాత
మెగసిపైఁబడ్డ; నతనునాపగములేమి ?
యలరు లవి నొంప బరువె నాకభయమొసఁగ. ౯౮

అనదలను భంగపెట్టఁగ నాయుధముల
నలవరించువసంతుండు కులవిహీనుఁ
డతనుఁ డాతనిసఖుఁడు నెయ్యంపుఁజుట్ట
మతఁడు చండాలజాతికి నగునుగాదె?. ౯౯

అని మాధుర్యముమీఱుపల్కులపసల్ హర్ష్యోందఁ దా ప్రోష్ఠి ప
ల్కిన నాహ్లాదముచెందియున్ మనమునం గ్రీడించునాశిన్కవా
క్యనిబద్ధుండయియుండె సంశయము వెన్నంటీడ్చిపీడింపహ్మా
ద్వనజం బల్లలనాడె దీపకళికావాతాతికంపంబుగన్. ౧౦౦

మనసునుగట్టదాయెఁ జెలి మాటికిఁబల్కెడు వాక్యజాలబం
ధనములు; తత్తరించె వితథంబుగ సంగకముల్; చెలంగియూ
డెనుహృదయంబు;నూపిరి కడిందియెసంగి జవంబుమీఱె;సం
గనయెడనాసపోఁగడఁగెఁ గ్రమ్మఱ భాస్కరరాజమౌళికిన్. ౧౦౧

సారసనేత్ర తన్మనము సంశయపూరితమౌటఁ గాంచి యో
నీరజమిత్రవంశ్య ! విను, నేను బతివ్రతనైతినేని శృం
గారవచోవిలాసినియనంగ సతీష్యశుకీలతాంగి సి
కారయఁ బ్రత్యయంబు పలుకన్సమకట్టును, లేకపోయినన్
మీఱుమదీయతాపమున నుత్తికెఱన్గను నింత నిక్కమై. ౧౦౨

అనుచున్నంతనె కామదేవపరిచర్యావాప్తికై పోయి వ
చ్చెను సింగారమెలర్ప సంచనడతోఁ జెల్వంపుఁ జెంగావితో
ననవిల్లంటినకాటుతో నఖముఖాంకప్రస్ఫుటాంగంబుతో
విని యంతన్ శుకి చిన్నిక్రొన్నెలపసల్ విప్పాఱులేనవ్వుతో. ౧౦౩

వచ్చి సాష్టాంగదండవత్ప్రణమకోటిఁ
దత్పతికిఁదెల్పి లేమఁ బ్రదక్షిణించి
వినయభయసంభ్రమంబులు వెల్లిపిరియ
నొదిగి యొకచక్కి నిలుచుండి యువిదకనియె. ౧౦౪

జనియించెన్ మును మున్న మిమ్మిరువురన్ సంధించు ప్రేమ, మ్మదే
కనుపించెన్ గడు సంభ్రమంబున లతాకాంతా! త్వదీయైకరిం
గణపాదాంబుజనూపురారభటికా గంధేభయానంబునన్
వినిపించెన్ మృదులాసికాత్వరచనా విన్యాసగాథావళుల్. ౧౦౩

నినుజూడకొకజాడ కునుజేరఁ డతఁడు త
న్నిమిషనేత్రవికార నియతిఁదెలియ
నినుగోర కొకదారఁగని గోరఁ డతఁడు త
ద్దేహ సౌందర్యంపుఁ దేజమరయ
నినుగేరకొకవార మనివారితపిపాశి
నలరులనియమసాహసము గనఁడు
నినునెంచకొకరెంచ మనమెంచఁ డతఁడు స
త్ప్రత్నివిశేషసంపదలు తెలియఁ

జకటికలుగుల్కుమరునంప సెకలనంగఁ
బల్కులడరించు తక్కుల కల్కులుండఁ
బ్రేమ ననలెత్తఁ గడకంటి వీక్షణమునఁ
దేరి చూడఁడు కలనైనఁ దెలివినైన. ౧౦౪

ఎప్పుడు జంపుమాటలన నెంచి మనంబున వచ్చి రాగముం
జిప్పిలుచుండ నాడినను జిత్తమునన్ ననలెత్త నుత్తరం
బొప్పఁగ నివ్వఁ డిట్టి పరయోషలఁ జూడఁగలేనివాఁ
డిసీ! యొప్పులకుప్ప నిన్ గనఁగ నోడునె కారణ మెద్దియయ్యెనో? 

ఏను వచించినట్టిపలుకే యిటుచేసెనొ లేక లోకసం
ధానపరాయణత్వమున ధర్మవిధాపరిరక్షణత్వమో
లేనియెడన్ గులాంగన నలింగనఁజెం దపవాదమంచునో?
యీనవమోహనాంగునకు నేటికిఁగల్గె మనోవిభేదమున్. ౧౦౫

తెలియంబల్కుము నాకు నీవు లలనా! దివ్యప్రభావుండు నిం
దెలియన్ బల్కునురాఁ డదెందులకు? నున్నేకోర్కి యెచ్చోటనున్
వలరాజంతటివాఁడు దేవతరుణీ పర్యంకముంగోరుఁగా
కలసత్వంబునఁగోరునే ముగుదలన్ హాళిన్ విలోలాత్మలన్. ౧౦౯

తలఁచుకొన్నంతవత్తురు తలిరుఁబోండ్లు
నీచవనితలు; వారి నెంచినయశంబు
దఱుగునంచును రతితోడఁ దవులుమరుఁడు
విమలకాసారమును దాహి నెమకు భంగి. ౧౧౦

చక్కరవింటిజోదు నెఱజాణఁడటంచు నెడంద నెంచియున్
మిక్కిలిసంస్తుతించెదవు మీనుసిడెంబులనీటుగాండ్రు స
మ్యక్కమనీయదేహులు పదార్వురమీఁద శతాధికంబుగా
నిక్కన నీల్గినన్ దివురనెట్టిన నీతనిఁ బోలవచ్చునే. ౧౧౧

రతికి సైదోడునీవని మతిఁ దలఁచితొ
నీదుసౌభాగ్యగరిమంబు నెమ్మిఁదెలియ
నెవరితరమౌను? దిగధీశభవునిరాణి
నిన్నుఁగొలువంగఁగోరు నెంతేని లలన. ౧౧౨

అని వాచానిపుణత్వమేర్పడ రసజ్ఞారూఢభావంబుతో
వినిపించెన్ శుకి; పద్మినీరమణి గావించెన్ మనోవీథియం
దున నానావిధజాతరూపకములోద్భూతప్రమోదక్రియన్
జననాథాత్మవిభేదభేదన మనస్సంజాత రాగంబునున్. ౧౧౩

తెలియవా లోకభర్తకు హృదింగల సంశయమీవు దానికిన్
బలుకుము వాస్తవంబు మది నాకు నొకానొక దుష్టజాతిపై
నెలకొనెనో, మదాత్మభవు నిర్మలహృత్సరసీరుహంబుపై
నెలకొనెనో, చలాచలవినిస్థలభావము పెల్లగిల్లఁగన్. ౧౧౪

అని యాపద్మిని మోహనంపుఁజెలితో నంతన్ వచింపంగ సా
ధనసామగ్రినిగూఢవాక్చతురసంధారూఢి సాధించుచున్
జననాథున్ వలపించెఁ బూర్వఘటనాచంచద్వచో జాలభే
దనమొప్పన్ దనకూచిమారకృతశాస్త్రప్రక్రియా పాండితిన్. ౧౧౫

స్వామి! త్వదీయపాదముల సాక్షిగ నేఁగతిచిత్ప్రిగల్భతా
స్తోమవిభేదవాక్యములు తోఁచినవన్నియుఁ బల్కరాను, మీ
మ్మెమెను బద్మినీరమణి నేకముగా నొసరించుపల్కు, మీ
రేమనినన్ సరే, పలుకనెంచితిఁ,గాముఁడు ప్రేమపాశమున్
దీమునఁబద్మినీరమణిఁ దీర్చి భవద్హృదయాండజంబు ని
ష్టాముకొనంగఁబొంచి గుఱియాకనుచూపిక్కి నిగుడ్చెఁ జూచితే?.

ఇక్కడి కేఁగుదెంచిన మనీషివరుండెవరంచు నెంచెదో
నిక్కమున్ వచింతువినునీవెనఁ గ్రౌర్యముఁజూపుదక్షిణుం
డక్కటిలుండుగాఁడు మఱి యన్యులు వచ్చియుఁ బోవనేర్తురే
చక్కనియీలతాంగిపయి జాలిన ప్రేమయెసంగఁ బల్కితిన్. ౧౧౬

మాయదారులు మనుఁబోంట్లఁ దీయమెసఁగు
మాటలను విశ్వసింపంగ మనసదేల?
కార్యసాధనపట్టులఁ గారణాంత
రముల వెదకుచు గొల్చెద మిము సభక్తి. ౧౧౭

మను మిముఁగూర్చినట్టివలపుల్ పచరించునమేయప్రేమమే
గెనొ యెటకైన, లేక దడఁగీడ్పడిదాగెనొ హృత్కుశేశయం
బునఁ దమక్రోధభావమును మూర్కొన; లేక కడింది సంతసం
బునఁ దెలియంగరాక ముఖమున్ సొలయించుచు నున్నదో కదే?.

అన నాతండనురాగపూర్ణహృదయాహ్లాదంబునన్ నెచ్చెలిం
గని, "యోహోసఖి! నీదువాజ్నిపుణతాకర్మప్రయత్నంబునన్

మనమందా మెడు నీప్రలాపములు సామాన్యంబులే? నిన్నుఁ జూ
డ నసత్యాయతనంబటంచుఁ దెలిసెన్ దక్కుల్ పిసాళించెదో. ౧౨౦

ఓసీ! యేమని ప్రేలుచుండెదవు, నీయిచ్చన్ మదిందోఁచు సం
వాసంబైనయబద్ధవాక్యములు మున్ బల్కుల్ సమర్థించి యె
ట్లోసీ! పల్కఁగ నోరుగల్గె నిఁక నేముందిద్ది సావాసమూ
దోసంబింతియయౌను బ్రేమవడినిన్ దుర్మార్గఁ జేర్పన్ గదా?
దాసీకృత్యముసేయు నిన్ననను నాదౌర్భాగ్యముందూఱెదన్.

ఎంతటికార్యమున్ జరిపితే! గృహమందున నమ్మినిన్ను నే
నెంతయు నిల్పి ప్రోవఁదగునే! యిటు సేయఁగ దాక్షిణాత్యుఁడా
వంతయుఁ గంతుబాణములఁ బాల్కొని నెచ్చెలి బాధ సేయలే
దంతయుఁగల్లయంచుఁ గడుసైన యబద్ధములాడినావఁటే!. ౧౨౨

తెలిసెను నీదుకృత్యములు తెల్పియొకింత గడించితిన్ గదా!
తెలియఁగలేను నీవిఁక మతిన్ దలపెట్టినకార్యముల్ సదా
కలితమృషాప్రసంగములు కారణమౌ దినకష్టదంబులున్
చలితనిగూఢప్రేమలు, విచారణలోలుప హృద్విపూరముల్. ౧౨౩

అనిచెప్పన్ దదళీకసంఘటనయుఃఖ్యాదృష్టిగావింపఁగా
వనితారత్నము కాకినీరమణియున్ వచ్చెన్ సముద్యద్వచో
వినియుక్తప్రవిబోధ్యమానయయి దేవీదేవులంబోని ప
ద్మిని రాజోత్తములం గనెన్ నగవునింపెన్ వారినేత్రంబులన్.

"పురుషులగువారు నమ్మరు పూవుబోండ్ల
నమ్మకుండంగలేరు నెన్నగవుఁదోఁపఁ
ద్రుళ్లివెలువడుహాస్యవాక్తుహినకణము
లవి హృదంబుజమును బూర్ణమైనకూర్కి
నందఁజేయును దనకప్పు దలఁతియగుట;
సతులు పురుషులఁబాయు దుర్గతులుగారు. ౧౨౪

పురుషుఁడెంత ననారోగ్య పూతిగంధ
దేహుఁడైనను గొల్తురు స్థిరతరాత్మ
యుతలు; మనకట్టివిధియేల వితథహృదయ"
అనుచుఁ గాకిని తెల్పెఁ బ్రత్యయముగాఁగ. ౧౨౬

"భాస్కరేశ్వర ! యవధారు భామినీ వి
షయమునైన నదీమూల సంయమీంద్ర
విషయములనైన మునుపెప్పు వినని కనని
వింతవాదములాడిన వెగటుదోఁచు. ౧౨౭

నీదుచెలి నాదుమానస
మీదిగులునఁ గుందనేల? ధ్యేఁ గాపాడం
గాఁ దమశుకియును మెలఁకువ
గాఁ దెలిసి వసించితిమి జగజ్జనరక్షా!. ౧౨౮

ఇంతయేల మహర్షి తానిచిన జంత్ర
మున్నదే కావె చెలియకు సన్నుతాంగ !
అయ్యదెవ్వరిఁ జేర్చును?, దానికిటుకు
నరసివచ్చినవారికినైనఁ జెప్ప. ౧౨౯

అంతట భాస్కరుండు చెలియం గని కాకిని! నీవువల్కఁగా
నెంతయు మాఱుచెప్పఁగలనే? నిను నమ్మినవాఁడఁగాని యా
యింతిని నాశుకిన్ గలయ నేలకొ నమ్మఁగలేను పైఁడిపూ
బంతివి నీవు పల్కినది; వచ్చినవాఁడెవఁ డీవనంబునన్. ౧౩౦

అనవుడుఁ గాకినీరమణి యంతన చెప్పెను దేవ ! మీపదం
బును శిరమందునుంపుఁడల బుద్ధి, యొకానొక తేఁటి యాసవం
బునుదిగఁద్రావి చాలమికిఁ బుష్పితపద్మినిఁ గాంచి రాఁగ నేఁ
గని యదలించి తింతియ శుకంబునకున్ జెలియున్ మహార్భటుల్.

నావుడు భాస్కరుండు చిఱునవ్వొలయంగఁ దదంతికంబునన్
జీవము మీఁద నాస దిగఁజీఱి యెడంద తిరంబులేక నం
గావయవంబులీడ్వడ ననాదయుఁబోలెడి పద్మినీసతిన్
"గావుమితప్పుసైఁపుమని" గాటపుఁ గౌఁగిఁటలిచ్చెమాటికిన్. ౧౩౨

లయగ్రాహి :—

అంతటను బల్లవలతాంతఫలవన్మధువనాంతరములన్
వలపులెంతయు ఘటిల్లన్
వంతలనడంచు రసవంతమగుగానము శకుంతముల
సంతతులు సంతతముఁ జేయన్
స్వాంతమునఁ గాంత ప్రియకాంతు నిడెఁ గాంతుఁడును
గాంత నెద రక్తిని నితాంతము మెలంగెన్
సంతసము దంతురముఖాంతమయి క్రాల సుఖవంతులయి
యుండిరి దినాంతములయందున్. ౧౩౩

అటు లాదంపతు లిద్ద ఱెంతయు ననూనాకార రేఖామిథో
త్కటభావప్రవిమిశ్రితాత్మలలిరోదారక్రియారంభులై
నటియింపన్ పదునేనుమాసరము లంతన్ బద్మినీకాంత సం
కటమౌగర్భముఁదాల్చె మానసము నుత్కంఠ్యంబుసంధిల్లఁగన్.

మొకమునఁదెల్పుదోఁచెను సముజ్జ్వలకాంతులు సన్నగిల్లెఁ జం
పకమగునాశికన్ వెడలెఁ బల్మరునేపనినైన నూపిరుల్
రకమునెసంగె నోష్ఠమెఱలావును నల్లనికప్పుగల్గఁగా
నొకవిధమయ్యెఁ జూచుకలు నోపికలంతకుఁ దగ్గిపోవఁగన్. ౧౩౪

పదినెలల కైదుప్రొద్దుల
కొదవుధనుర్లగ్నమందు నుదయించె సుతుం
డదనెఱిఁగి నృపుఁడు గాంచెను
హృదయంబున సంతసంబు హెచ్చి చెలంగన్. ౧౩౬

అంతఁ బదియవదినంబున జాతకర్మ నామకరణాది సంస్కారంబులు నిర్వర్తించిన నశ్బాలుండు దేదీప్యమాన విగ్రహవిగ్రహ శత్రునిగ్రహ రాహుగ్రహుండై శుక్లపక్షచంద్రునిపగిది దినదిన ప్రవర్ధమానుండై యుండ నొక్కదివసావసానంబున నాక్షిణాత్య నగరంబున నుదయనంబున దక్షిణుండు. ౧౩౭

ధర్మపత్నిసమేతుఁడై తనవిశాల
ధర్మహర్మ్యంబునందునఁ బరిఢవిల్లి
యుండ నాలేమ యాతని నరసి యనియె
దేవ! పద్మిని మునుపున్న స్థితికిఁ దెమ్ము. ౧౩౮

తీక్ష్ణమగునిసుకలో నూనె తీయవచ్చు
దిరిగి లొట్టియకొమ్ము సాధింపవచ్చు
నధికదౌర్జన్యమున మోక్ష మందవచ్చు
నాశ నడుగంటఁజేయఁగా నలవిగాదు. ౧౩౯

ఇపుడే పంపుమ దూతలన్నృపుని రాజ్యేష్టప్రాప్తియున్ బూర్తిచే
యు పురోవర్ధనదక్షుఁడాతఁడు భవద్యోగప్రదుండౌను ని
న్నెపుడైనన్గనలుండు ధర్మపథమున్ హేలాగతిన్మీఱఁడ
చ్చపుఁబూబంతియనంగఁజాలు సతి నిచ్చల్ సత్యసంధుం డగున్.

మునుమును మీకు సాయమున మూర్ధము నిచ్చినచెల్మికాఁడు మీ
కునుసరియైనసంపదలఁగోర్కికి మిక్కుటమైయొసంగఁదూఁ
గిన మొనగాఁడు పాఱునికిఁ గీడునుబాపగవేఁటకాఱును
క్కను మటుమాయమైపఱచుఁ గూళలవైరినిఁ బిల్వనంపుమా. ౧౪౧

అనుడుఁ దదుక్తిమేరకు హుటాహుటి దూతలఁబిల్చి వారికి
చ్చెనునొకలేక; దానినటు చెచ్చెరఁగొంచును భాస్కరేశ్వరున్
గని నమనంబులంజలిపి గాఢవిషాదమునన్మునింగి "మీ
రనమహరాజులిట్టయితిరా"యని బంటులు పృచ్ఛసేయఁగన్. ౧౪౨

కనుదమ్ముల్ వడి బాష్పబిందువులచేఁ గ్రాలన్ నృపుండా ఘటుల్
తనహస్తంబున నిడ్డపత్రమును నంతన్ స్వస్తివాచంబుతో
ఘనగంగాస్రవదద్భుతాత్తరవసంఘర్ష ణ్యాగంభీరని
స్వనమున్ రా ల్గఱఁగించు చాతురియు నొప్పంగాఁ బఠించెన్ దగన్.

"స్వస్తి శ్రీమదఖండ భూమండలాలంకార కారణసంతత్యావతార తారామండల విరాజిత యశోవార వారణసమ్రాడ్బలభార భారవి శత్రుభయంకర కరాసిధారా స్వచ్ఛకాంతిచ్ఛటా విరాజమానుండును రాజరాజ సమ్మానుండును నగు మహారాజరాజశ్రీ రాజా భాస్కరేశ్వర ప్రసాద ప్రఖ్యాత మహారాజులుంగారు బహద్దర్ వారి సన్నిధికి. ౧౪౪

పరవీరగండ గండరగండేత్యాది బిరుదామంద సందీపితుండైన రాజా దాక్షిణాత్యసులోమ మహీపాలావతంసుండు సవినయంబుగాఁ దెలియఁబఱచు కొనునది. ౧౪౫

మీరాజ్యంబుఁ బూజ్యంబుగా నింతకాలంబు పాలించితిరి. ఇప్పుడు మన్మిత్రుల ప్రోత్సాహములచేతను, మీయందుఁగల దయాభిమానంబులచేతను, మీరు పౌరవకులాలంకారులవుటచేతను, మీ రాజ్యంబునకు మిమ్ములనే పట్టభద్రులఁ జేయఁదలంచుకొని యున్నారము. తత్క్షణము మీరద్వితీయ ద్వితీయాద్వితీయులరయివచ్చి సమస్తభూభారంబు వహింపవలయునని ప్రార్థన. ౧౪౬

ఇట్లు
భవచ్ఛ్రేయోఽభిలాషి.
రాజా దాక్షిణాత్యసులోమ భూపాలుండు.

అదివినినంతఁ గాకిని శుకాళియుఁ బట్టఁగరాని సంతసం
బొదవఁగఁ బద్మినిన్ దెలియ నొప్పుగఁ బల్కి జయధ్వనుల్ జనుల్

ముదమున నార్భటింపఁ గరమున్ భయదస్ఫుట కాహళంబులున్
జిదురుపలౌనటుల్ చఱుప "జే"యను నాదముతో నృపుండొగిన్.

పంచచామరము :—

ప్రయాణభేరిభాంకృతుల్ చెలంగ నింగిముట్టుచున్
నయాదరాతి శేముషీకసద్గుణాదృతుండునై
జయాత్యదభ్రవిభ్రమత్విషావిశేషవాసిత
ప్రయోగలక్షలక్షితప్రభాసికార్ముకుండునై. ౧౪౮

శతఘంటా పరిభూషితంబును, వియచ్చక్రాధ్వనీకంబు, సం
తతకల్యాణపరంపరాయుతము, సప్తాశ్వప్రయుక్తంబు, ని
ర్మితభర్మ ప్రవిరుచ్యమాన మణిరశ్మిద్యోవిలోలంబునున్
శతమన్యుండరదంబుఁ బంపె ఘనలక్ష్యస్ఫార తేజుండునై. ౧౪౯

అరదముఁదెచ్చి మాతలి భయంబు నయంబు పెనంగమ్రొక్కి దే
వ! రచితదివ్యరత్నమణివారము, కేతువిదారితక్షపా
కరమగు నీశతాంగమును గంటె బలారిది దీనినెక్కి నీ
వరపరవీరదోర్బల విపాటనపాటవముం దలంపవే?. ౧౫౦

అనవుడు నద్దిరయ్య! నృపుఁ డాతనిఁగాంచి యనెన్ మనంబులో
మునుకొని తొట్రుపాటువడు ముద్దులమాటలు జాలువాఱ, "నీ
వును నిఁక నాయితంబగుము పోయెద మిప్పుడ పెద్దకాలమై
చనియెను గాంచి వాసవుని, సర్వము నాతనికేమి సేమమే
మునుపటియట్లె తత్కులిశమున్ దనకార్యము సేయుచున్నదే!"

అని యడుగుచుఁ దా నరదము
నను నెక్కఁగఁ జెలియసకులు ననుగమియింపన్
దనప్రక్కఁజేరి నవరస
ఘనవాఙ్మకరంద పృషత గణియించె వెసన్. ౧౫౧

“మీరిటు మాతలిన్ గుశలమే యని చేర్చియు నన్నుఁ జీరఁగాఁ
గోరరుగాక, చూత మిఁకఁ గోరిననేమి, తనంతవచ్చు సం
సారము వీడునే సుఖము సమ్మతిలంగ భుజింపఁడే నరుం
డౌర!” యనంగఁ గాంతఁ బరిహాసమునన్ జిఱు ముద్దువెట్టుచున్.

శతమన్యు కుశలవార్తల
నతి విపులముగాఁగఁ దెలిసి యరుగుచు నుండన్
గతిపయదూరమునందే
సతితోడ సులోముఁ డార్యసమ్మతి వచ్చెన్. ౧౩౪

ఎదురుకొనం గుశలోక్తులఁ
గుదురుకొనన్ మృదులవాక్ప్రకారము నిగుడన్
గుదిరిన శ్రమబిందువులను
జెదరఁగ నశ్రమము మీఱఁ జేసెఁ గడంకన్. ౧౩౫

జయజయాశీర్వాద జాతనాదంబుతో
వారకాంతల నాట్య పాటవములు
భూసురాశీర్వచః పూర్వ శబ్దంబుతోఁ
బౌర కౌతూహలాంకూరములును
పూర్వపశ్చిమ దక్షిణోర్వీసమీప పా
రావార జలసేచనావరణము
వివిధ చీనాంబర వివిధమాల్యా ద్యలం
కార మండిత మహాగారములును

రత్నవైడూర్య మరకతరచితమైన
కనక సింహాసనముచూడ్కి కనఘమైన
గతిని మితిమీఱఁ బద్మినీకాంతుఁ డంత
నధివసించెను సింహాసనాంతరమున. ౧౩౬

అందఱును లేవఁగా పంచమందునుండి
యా సులోముఁడు సామంతు లందఱకును
వినఁగఁ జాటించె నిఁకమీఁద జనవిభుండు
భాస్కరేశ్వరుఁ డాచంద్రభాస్కరులుగ. ౧౫౭

తోదకము :—

జయజయ శబ్దము జల్లురనంగన్
భయము నయంబున భద్రాశ్వము ల
వ్యయ కనకంబు లపారముగా సా
మయమయి తెచ్చిరి మాన్యమహీశుల్. ౧౫౮

కొందఱు భద్రాశ్వంబులఁ
గొందఱు కరిణీవిశేషకోటుల నట్లే
కొందఱు గణికామణులను
నందఱు తమతమకుఁ దోఁచు నవి తెచ్చి రొగిన్. ౧౫౯

ఇట్లవ్వారిగ నవ్వారి కానుకలు తలమున్కలుగా సమర్పించెడి ధనంబు ఘనంబుగ జనవినుతుం డా జనపాలుండు కనుసైఁగచేఁ దన బొక్కసంబు వెక్కసంబుగ నొక్కపెట్టునఁ జేర్పించి వారిం దగిన సుఖాసనంబుల నాసీనులం జేసి సుధర్మాసీనుండైన సునాసీరుచందంబున నందంబుగ నొడ్డోలగంబుండి యానాఁడు నానాడు నందుసాయంబగుటయు సభ చాలించియందఱ వారివారి నెలవులకు ననిపి తాను నంతఃపురంబునకుఁ జనియె. ౧౬౦

ఇటు లారాజశిఖావతంసము రమాహేలా పరిష్వంగ సం
ఘటనానూనతనూవిలాసమున నక్కంజాక్షి లీలాపరి
స్ఫుట విన్యాస తనూవిలాసమున సొంపున్ మీఱి తద్భామినీ
పటువిశ్వాతికళాసుధానుభవభావప్రక్రియత్వంబునన్. ౧౬౧

మోదించెన్ బహువత్సరంబులు సముద్భూత ప్రమోదాత్ముఁడై ;
వాదించెన్ బహు ధర్మశాస్త్రముల భావంబుల్ తుదిన్ ముట్ట; సం
పాదించెన్ సమరాజబృందముల సేవారీతి; శోభిల్లెఁ దా
మేదిన్యంత యశోవిశాలుఁ డయి సామీప్య న్మ్రనఃకల్పుఁడై. ౧౬౨

తదవసరంబునన్ సుతునిఁ దద్దయుఁ గాంచి యతండు యౌవరా
జ్యదశను జెంద నొప్పునని యాతనికప్పుడ రాజ్యభారమున్
ముదమునఁదాల్ప నాననిడి ముఖ్యపురోహితమంత్రివర్గముల్
గొదుకకఁ బిల్వనంపి తన కూర్మి కుమారునిఁజేసె రాజుగన్. ౧౬౩

తన వనితామణిం గలిసి తానుచరించు పథంబు గాంచఁ దా
వనికరిగెన్ దుదిన్ సుఖనివాసము దైవతరాజవాసమున్
గనియె సతీద్వితీయుఁ డయి; తత్సుతుఁ డద్భుత రాజ్యకార్యముల్
పనివడి చూచుచుండ జనవర్ణితరీతి నశేషశేముషిన్. ౧౬౪

అతఁడు పుడమినేలెన్ హోస్కరాఖ్యన్ ధరిత్రిన్
ప్రతి నెలకును వర్షప్రాప్తి త్రైగుణ్యమాయెన్
సతత ఫలితసస్య శ్యామలంబయ్యెఁ బౌరుల్
మతి గతి రతి యుక్తామ్లానవేదాద్యధీతుల్. ౧౬౫

ఇది శ్రీరామచంద్ర చరణారవింద వందమాన మానసేం
దిందిర మహావైభవ కొప్పకుండ గుగుస్వామ్యాఖ్య తనూభవ సుజన
విధేయ వేంకట సుబ్బరాఘువ నామధేయ ప్రణీతంబైన సర్వ మధు
రంబను ప్రబంధంబునందు సర్వము నేకాశ్వాసము సంపూర్ణము.

---

# నారదభక్తి

# నారద భక్తితత్త్వము—తొలిసుడి.

ఆర్యులారా! నేనితఃపూర్వము నారదసూత్రములను పుస్తకమును గాంచినదిమొదలు నేదేనొక యభిలాషమెయిఁ బలుమరు నందలి భావగర్భితములైన సూత్రార్థములఁ దెలిసికొని యానందించుచు నెవ్వరే నగుపడినవారల కయ్యవి వివరించి చెప్పుచుండ మన్మిత్రులు కొందఱు తెలుఁగునాటివారు ప్రేరింప వ్రాయఁ దొరకొంటిని. మూలమున కియ్యది యనుకరణమగుటచే ధారావాహికముగనుషున వలనుపడదు. ఇందలి కైశసొంపు నింపు నింపకున్నను భావము సులభీకృతముగ మూలమునకంటె నెన్నియోమడుంగు లర్థవంతంబగునని మదాశయము.

ఇది పంద్రెండవ శతాబ్దము నాఁటి హైందవమతమునందలి పట్టుదల. ఇందు భక్తియే ప్రేమయనియుఁ ప్రేమయే భక్తియనియు రెంటికి నన్యోన్యాశ్రయము కల్పింపఁబడినది. ఇందుఁ బ్రేమస్వరూపమును, దత్సిద్ధియు, దాని వేనిచే నవలంబింపవచ్చునో యవియు, దాని ఫలితంబును, దానిని సిద్ధాంతీకరించిన మహామునులును సోదాహరణపూర్వకముగాఁ జదువఁ జదువఁ దెలియఁగలదు. వాచకుఁడు మెల్లఁగా శ్రద్ధతోఁ జదివిన నిందలి యర్థంబును సంగతంబగును. భక్తులకుఁగూడ వారిమతము స్థిరపడినను నియ్యది యనుసరణీయంబు.

భక్తులకు శాస్త్రరక్షణముగూడఁ జాల ముఖ్యమైనది. వారు సకలలోకములఁ బునీతములుగాఁ జేయఁగలుగుదురు. భక్తులకు జాతివిద్యారూపకుల ధనక్రియాది భేదములు లేవనియు, నహింసా

సత్యశౌచదయాస్తికతా క్రియాదులు ముఖ్యముగా ననుసరింప వలసినవనియు, భక్తి పదునొకండు విధములనియు నిందున్నది. అవి—గుణమాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి, వాత్సల్యాసక్తి, కాంతాసక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయాసక్తి, పరమవిరహాసక్తి మొదలగునవి. దీనినే కుమారవ్యాసశుకశాండిల్యగర్గవిష్ణు కౌండిన్యశేషోద్ధవారుణి బలిహనుమద్విభీషణాదులు నిర్భయముగా వచించిరి. అట్టి ప్రేమస్వరూపమైన భక్తి యనన్యసామాన్యమై భక్తులచే సర్వకాల సర్వావస్థలయందును నవలంబనీయమనియే యేతదుద్దేశము.

పాఠకుల సౌలభ్యమునకయి మూలమునుగూడ నిందుదహరించితిని. ఈ నారద భక్తిసూత్రము లాంగ్లమున స్టర్డీ, నందలాల్ సిన్హా, లాల్ కన్నూమల్, అను మహనీయులచేఁ జాల సంవత్సరములకుఁ బూర్వ మనువదింపఁ బడినది.

**మూలము:** ౧. అథాతో భక్తిం వ్యాఖ్యాస్యామః, ౨. సా త్వస్మిన్ పరమప్రేమరూపా, ౩. అమృతస్వరూపా చ, ౪. యల్లబ్ధ్వా పుమాన్ సిద్ధో భవతి అమృతో భవతి తృప్తో భవతి, ౫. యత్ప్రాప్య న కించిద్వాంఛతి న శోచతి న ద్వేష్టి న రమతే నోత్సాహీ భవతి, ౬. యజ్ఞాత్వా మత్తో భవతి స్తబ్ధో భవతి ఆత్మారామో భవతి, ౭. సా న కామయమానా నిరోధరూపత్వాత్, ౮. నిరోధస్తు లోకవేద వ్యాపారన్యాసః, ౯. తస్మిన్ననన్యతా తద్విరోధిషూదాసీనతా, ౧౦. అన్యాశ్రయాణాం త్యాగోఽనన్యతా, ౧౧. లోకవేదేషు తదనుకూలాచరణం తద్విరోధిషూదాసీనతా, ౧౨. భవతు నిశ్చయదార్ఢ్యా దూర్ధ్వం శాస్త్రరక్షణమ్, ౧౩. అన్యథా పాతిత్యా శంకయా, ౧౪. లోకోపి తావదేవ భోజనాది వ్యాపారస్త్వా శరీర ధారణావధి, ౧౫. తల్లక్షణాని వాచ్యంతే

నానామత భేదాత్, ౧౬. పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః, ౧౭. కథాదిష్వితిగర్గః, ౧౮. ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః, ౧౯. నారదస్తు తదర్పితాఖిలాచారతా తద్విస్మరణే పరమవ్యాకులతేతి, ౨౦. అస్త్యేవమేవమ్, ౨౧. యథా వ్రజగోపికానామ్, ౨౨. తత్రాపి న మాహాత్మ్యజ్ఞానవిస్మృత్యపవాదః, ౨౩. తద్విహీనం జారాణామివ, ౨౪. నాస్త్యేవ తస్మింస్తత్సుఖసుఖత్వమ్, ౨౫. సాతు కర్మజ్ఞానయోగేభ్యో ప్యధికతరా, ౨౬. ఫలరూపత్వాత్, ౨౭. ఈశ్వరస్యాభిమాని ద్వేషిత్వాద్దైన్యప్రియత్వాచ్చ, ౨౮. తస్య జ్ఞానమేవ సాధనమిత్యేకే, ౨౯. అన్యోన్యాశ్రయత్వమిత్యన్యే, ౩౦. స్వయం ఫలరూపతేతి బ్రహ్మకుమారః, ౩౧. రాజగృహభోజనాదిషు తథైవ దృష్టత్వాత్, ౩౨. న తేన రాజపరితోషః క్షుచ్ఛాన్తిర్వా, ౩౩. తస్మాత్ సైవ గ్రాహ్యా ముముక్షుభిః, ౩౪. తస్యాః సాధనాని గాయన్త్యాచార్యాః, ౩౫. తత్తు విషయత్యాగాత్ సంగత్యాగాచ్చ, ౩౬. అవ్యావృత్త భజనాత్, ౩౭. లోకేఽపి భగవద్గుణశ్రవణకీర్తనాత్, ౩౮. ముఖ్యతస్తు మహత్కృపయైవ భగవత్కృపాలేశాద్వా, ౩౯. మహత్సంగస్తు దుర్లభోఽగమ్యోఽమోఘశ్చ, ౪౦. లభ్యతేఽపి తత్కృపయైవ, ౪౧. తస్మింస్తజ్జనే భేదాభావాత్, ౪౨. తదేవ సాధ్యతాం తదేవ సాధ్యతామ్, ౪౩. దుస్సంగః సర్వథైవ త్యాజ్యః, ౪౪. కామ క్రోధ మోహ స్మృతిభ్రంశ బుద్ధినాశ సర్వనాశ కారణత్వాత్, ౪౫. తరంగాయితా అపీమే సంగాత్ సముద్రాయన్తి, ౪౬. కస్తరతి కస్తరతి మాయాం? యః సంగం త్యజతి యో మహానుభావం సేవతే నిర్మమో భవతి, ౪౭. యో వివిక్తస్థానం సేవతే యో లోకబంధన మున్మూలయతి నిస్త్రైగుణ్యో భవతి యో యోగక్షేమం త్యజతి. ౪౮. యః కర్మఫలం త్యజతి కర్మాణి సంన్యస్యతి తతో నిర్ద్వన్ద్వో భవతి, ౪౯. యో వేదానపి సంన్యస్యతి కేవలమవిచ్ఛి

న్నానురాగం లభతే, ౫౦. స తరతి స తరతి లోకాంస్తారయతి. ౫౧. అనిర్వచనీయం ప్రేమస్వరూపమ్, ౫౨. మూకాస్వాదనవత్, ౫౩. ప్రకాశ్యతే క్వాపి పాత్రే, ౫౪. గుణరహితం కామనారహితం ప్రతిక్షణవర్ధమాన మవిచ్ఛిన్నం సూక్ష్మతర మనుభవరూపమ్, ౫౫. తత్ప్రాప్య తదేవావలోకయతి తదేవ శృణోతి తదేవ చింతయతి, ౫౬. గౌణీ త్రిధా గుణభేదా దార్తాదిభేదాద్వా, ౫౭. ఉత్తరస్మాదుత్తరస్మాత్ పూర్వపూర్వా శ్రేయాయ భవతి, ౫౮. అన్యస్మాత్ సౌలభ్యం భక్తౌ, ౫౯. ప్రమాణాన్తరస్యానపేక్షత్వాత్ స్వయం ప్రమాణత్వాత్, ౬౦. శాన్తిరూపాత్ పరమానంద రూపాచ్చ, ౬౧. లోకహానౌ చిన్తా న కార్యా నివేదితాత్మలోక వేదత్వాత్, ౬౨. న తత్సిద్ధౌ (తదసిద్ధౌ) లోకవ్యవహారో హేయః కిన్తు ఫలత్యాగ స్తత్సాధనం చ కార్యమేవ, ౬౩. స్త్రీధననాస్తికచరిత్రం న శ్రవణీయమ్, ౬౪. అభిమానదంభాదికం త్యాజ్యమ్, ౬౫. తదర్పితాఖిలాచారస్సన్ కామక్రోధాభిమానాదికం తస్మిన్నేవ కరణీయమ్, ౬౬. త్రిరూపభంగపూర్వకం నిత్యదాస్య నిత్యకాన్తా భజనాత్మకం ప్రేమ కార్యం ప్రేమైవ కార్యమ్, ౬౭. భక్తా ఏకాన్తినో ముఖ్యాః, ౬౮. కంఠావరోధరోమాంచాశ్రుభిః పరస్పరం లపమానాః పావయన్తి కులాని పృథివీం చ, ౬౯. తీర్థీకుర్వన్తి తీర్థాని సుకర్మీకుర్వన్తి కర్మాణి సచ్ఛాస్త్రీకుర్వన్తి శాస్త్రాణి, ౭౦. తన్మయాః, ౭౧. మోదన్తే పితరో నృత్యన్తి దేవతాః సనాథా చేయం భూర్భవతి, ౭౨. నాస్తి తేషు జాతివిద్యారూపకులధనక్రియాదిభేదః, ౭౩. యతస్తదీయాః, ౭౪. వాదో నావలంబ్యః, ౭౫. బాహుల్యావకాశత్వా దనియతత్వాచ్చ, ౭౬. భక్తిశాస్త్రాణి మననీయాని తద్బోధకర్మాణి కరణీయాని, ౭౭. సుఖదుఃఖేచ్ఛా లాభాది త్యక్తే కాలే ప్రతీక్ష్యమాణే క్షణార్ధమపి వ్యర్థం న నేయమ్, ౭౮. అహింసాసత్య శౌచదయాస్తిక్యాది చారిత్రాణి పరిపాలనీ

యాని, ౭౯. సర్వదా సర్వభావేన నిశ్చిన్తైర్భగవానేవ భజనీయః, ౮౦. స కీర్త్యమానః శీఘ్రమేవావిర్భవతి అనుభావయతి భక్తాన్, ౮౧. త్రిసత్యస్య భక్తి రేవ గరీయసీ భక్తి రేవ గరీయసీ. ౮౨. గుణమహాత్మ్యాసక్తి - రూపాసక్తి - పూజాసక్తి - స్మరణాసక్తి - దాస్యాసక్తి - సఖ్యాసక్తి - వాత్సల్యాసక్తి - కాన్తాసక్తి - ఆత్మనివేదనాసక్తి - తన్మయాసక్తి - పరమవిరహాసక్తి - రూపైకధాప్యేకాదశధా భవతి, ౮౩. ఇత్యేవం వదన్తి జనజల్పనిర్భయా ఏకమతాః కుమారవ్యాస శుక శాండిల్య గర్గ విష్ణు కౌండిన్య శేషోద్ధవారుణి బలి హనుమద్విభీషణాదయో భక్త్యాచార్యాః, ౮౪. య ఇదం నారదప్రోక్తం శివానుశాసనం విశ్వసితి శ్రద్ధత్తే స భక్తిమాన్ భవతి స ప్రేష్ఠం లభతే స ప్రేష్ఠం లభత ఇతి.

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః.

# నారదభక్తి

శ్రీరామారమణీ తటిల్లతికతో శృంగారమాయూర పిం
ఛారూఢేంద్ర ధనుర్మహాకళలతో సమ్యక్కృపావృష్టితో
స్ఫారంబౌ హరిదేహమేచకపయోవాహంబు నా కన్నులన్
సారంగంబుల కిచ్చు సంతసము సంసారాతితాపాంతమై. ౧

శ్రీకర గుణగణవర సు
శ్లోక రమానాథ సకలలోకసనాథా
భూకరణవరణ ధరణీ
భీకరఖలదారణా సువీక్షాకరుణా. ౨

అవధరింపుము పుట్టుపుట్టువునుజూచి
నారదుం డానతిచ్చిన నవనయోగ్య
మైన యాతని సూత్రముల్ నేను దెనుఁగు
బాసగాఁ జెప్పుదును దత్ప్రియుక్తరీతి. ౩

* * *

ఇపుడు భక్తినిగూర్చి యెంతేని విరచ
నంబుఁ బొనరింతు; నది దేవునందు మివుల
నొప్పు ప్రేమస్వరూపమై యుండు; నమృత
రూపమును జెందుచుండు సద్రూపమగుచు. ౪

దేనిచే సిద్ధుఁ డమృతుండు తృప్తుఁ డగును
దేనిచే నాశ శోక విద్వేష కామ్య
కోత్సుకతలను బూరుషుఁ డొందకుండు
దేనిచే మత్తుఁడై స్తబ్ధుఁ డౌనుబొంది. ౫

ఆత్మయందు రమించును నమితముగను
దేనిచే; నద్ది యస్వార్థమౌను; దాన
జీవితంబును వినిరోధభావమగును
నన్నియుం దత్ప్రియంబుగ నమరఁజేయ. ౬

వినిరోధంబన నొప్పు బుద్ధి జనముల్ విత్తంబుపై నాసలే
కునికిన్; జెప్పఁగ దైవలీనతయు, సంయుక్తాహితప్రక్రియా
హననంబున్ దగనౌను తద్విహిత కృత్యంబుల్ ఘటింపంగ; నా
వెనుకన్ వేఱొకయాశ్రయాశ వదలన్ వేవేగఁ దత్సిద్ధియౌ. ౭

విహిత కర్మంబులందున వెలయవలయు
నన్నదేవుని ప్రీతిగా నన్నికార్య
ములను జేయుచు విత్తంపు మోహమెడలి
యన్యథా శరణమే లేదఁటన్నఁ గలుగు. ౮

నిశ్చలనమైన భక్తియే నెగడియుండి
యైనఁ దగు శాస్త్రముల పోషణానుభూతి
పూర్వ శాస్త్రంబులను గని పూరుషుండు
శ్రద్ధలేకున్కిఁ బాతిత్య శంకవొడము. ౯

నలువురతోఁ బాటు నారాయణాయంచు
మెలఁగవలయుఁ బుడమిఁ దొలఁగవలయుఁ
బాపకారులఁ జూచి; లోప మింతయులేక
దేహరక్షణ తగు దేహి కెందు. ౧౦

దైవ ప్రేమనుగుఱించి కొందఱు విశేష
భేదములతోడఁ జెప్పెద రాదిమునులు;
పూజలందున మిక్కుటముగను శ్రద్ధ
పూనుటయె ప్రేమ యని వ్యాసమౌని నుడివె. ౧౧

పుణ్యకథలను వినుటలోఁబుట్టు నట్టి
పరమ పులకాంకు రాహ్లాద గరిమమనుచు
వినిచె గర్గుండు; శాండిల్యుఁ డనియె నిట్లు
ఆత్మరత్యవిరోధమం దాశయనుచు. ౧౨

నారదుఁ డిట్లనియెను నా
త్మా రామార్పణ సమస్తమైనపనులు, వి
స్తార మనోవ్యాకులతయు
నా రాముని విస్మరణను నగుఁ బ్రేమయనన్. ౧౩

దానిగుఱించి పెక్కు సముదాహరణంబులుగల్గు, వల్లవీ
మానసమాధవార్పణము, మాధవుతో మెలఁగం దదీయ వి
జ్ఞాన విశేష సంపదలు, జవ్వన లెంతయు సంస్మరింత్రు; త
ద్ధీనము జార కామినుల వృత్తియఁటంచు హృదంబుజంబులన్. ౧౪

జారవిధాన సౌఖ్య మొక సౌఖ్యముగాదు; మనీషిలోకమున్
గోరి తదల్పమందున సుఖుండయియుండఁడు; జ్ఞానకర్మయో
గోరు సమర్చనల్ మిగులనోడును ప్రేమనుమీఱఁ; బ్రేమయే
సార ఫలస్వరూపమును సంస్తుతమౌ విధులన్నిటం దగన్. ౧౫

ఈశ్వరుండు గర్వమేచిన నరుఁజూచి
ద్వేషియగును; దైన్యుఁ దిరముఁ బ్రోచు;
నందువలనఁ గాదె యన్నిటికంటెను
దద్విశేష ప్రేమ తగును బొగడ? ౧౬

దానిఁ బొందుటకును జ్ఞానమే తగునంచుఁ
జెప్పుచుంద్రు; రెండు నొప్పు నొకటి
కొకటి యాశ్రయత్వమొంది యంచాడుదు
రొక్క కొందఱెపుడుఁ బెక్కుఁ దెలిసి. ౧౭

నారదుండు తానె సార ఫలప్రాప్తి
రూపమంచు నుడివె రూఢిఁ బ్రేమ;
భోజనంబునందు రాజగృహంబందు
బుద్ధిఁ దెలియుఁ బ్రేమ పూర్ణముగను. ౧౮

బుద్ధిచే రాజపరితోషమును నొదవదు;
అన్నమున నాఁకలియు దీఱ దరయ భువిని;
రెండిటఁ బ్రేమయే నిండియుండి కాదె!
మోక్షకాములచే గ్రాహ్యమును నదియగు. ౧౯

దాని సాధనవిధులను గానములను
దెలుపుచున్నార లాచార్యు లలఘుమతులు;
అదియు విషయాదివిద్వేష, ణాధిరోధ
సంగ, సంతతపూజనా సక్తులగును. ౨౦

భగవదారాధనములఁ, దద్భజనములను;
దద్గుణాకర్ణ, కీర్తన, ధ్యానములను,
లోకసహజ విధాయకమ్మై కని కడుఁ
బ్రీతితోఁ దత్పదార్చన ప్రేమ యగును. ౨౧

ఇన్ని విధులను జేయఁగానేల? యతని
ప్రీతి కే మింతయంచును బ్రేలవలదు.
అందు ముఖ్యంబు లివి - మహదాదృతియును
నాశభవ భగవత్కృపాలేశమరయ. ౨౨

దుర్లభా, గామ్య, సామోఘ, దుర్ఘటంబు
మహదమల సంగమం బుర్వి; మానదదియు
దాని ఫలితంబు నిచ్చెడి దనుక నెప్డు;
దానిఁ బొందుట తత్కృప యౌనుగాదె. ౨౩

ఆతనికిఁగల్గు లోకమం దమితమైన
ఖేదరహితంబు; దానిచే వెలయుఁ గృపయు;
నందుచే నీవు సాధింపు, మందుచేత
నీవు సాధింపుమా దాని భావమెఱిఁగి. ౨౪

కామ, తామస, మోహ, విజ్ఞాననాశ,
స్మృతివిభేదన, బుద్ధిహీనతయు సర్వ
నిధనముంజేయు దుస్సంగ మధమమగును;
దాని విడుచుట శ్రేయస్కరానువృత్తి. ౨౫

అరిషడ్వర్గంబులు దు
ష్కర సంగమకలనచేత సంద్రంబున స
త్వరతఁ దరంగోత్కరములు
నురుతర వేలాతిగముగ నొగిఁబై కుబుకున్. ౨౬

మాయ దాఁటంగ నేర్చిన మహితుఁడెవఁడు?
ఎవఁడు దుర్మార్గ సంగమం బెడలియుండు?
నెవఁడు సత్సంగ నిర్మమత్వ విధినెనయు,
నాతఁడే లోకమును దన్ను నర్థిమనుచు. ౨౭

ఎవఁడు వివిక్తమౌ భువి లోకబంధనం
బును ద్రెంచి త్రిగుణభంజనము సేయు
నెవఁడు యోగక్షేమ మింతయుఁ గోరక
నిష్కాముఁడై కర్మనియతి నడఁచు
నెవఁడు దుఃఖ సుఖంబులెఱుఁగక వేద స
న్యాసంబు నొనరించు నమలమతిని
నెవఁడు కేవల మవిచ్ఛిన్నానురాగంబు
నొంది సంతోషించు చుండునెపుడు

నతఁడు తరియించుఁ, దరియించు నఖిలలోక
ములను; పున్నియ పుడమిలోఁ బొలుపుమీఱుఁ;
ప్రేమరూపంబుఁ జెప్పఁగా వినఁగనగునె
మూగ రుచిచూచినట్టి యపూపముక్రియ. ౨౮

పాత్రులౌ వారియెడఁ బ్రేమ పరిఢవిల్లు;
గుణవిహీనంబు, నిష్కామ గుణప్రవర్ధ
మాన విచ్ఛిన్నరహిత, సూక్ష్మతర మనుభ
వవిధరూపంబునౌ ప్రేమ భువిని వెలయు. ౨౯

నిరుపమమై యనిర్వచన నిష్ఠఁ దనర్చిన ప్రేమఁ బొంది యుం
దురు దురితాలవిత్రులయి,నూల్కొని దానినె చూచుచున్ వినం
బరఁగి తదైకతన్మయతఁ బాయకఁ జెందుచుఁ జింత సేయుచుం
దురు భవదూరులై విగత దుర్మమకారులునై మహామునుల్. ౩౦

ప్రేమ సత్వరజస్తమో భేదములను
వెలయ మూఁడువిధాలుగాఁ దెలియవచ్చు
లేక యార్తాది త్రివిధ భేదైకమగును ;
మొదటి దెక్కుడు రెండవ పదముకంటె. ౩౧

అన్నిటికంటెఁ బ్రేమమొగి నాయత దూరముగాదు; దానికే
యున్నది సుప్రమాణ; మదియున్ వెలయున్ స్వయమేప్రమాణమై
చెన్నుగ శాంతరూపమును జేతము సంతసమూనఁజేయఁ దా
నన్నియుఁద్రెంప లోకనిధనాదిక చింత యొసంగుఁదా మదిన్. ౩౨

ఒక్కఁడుగాని లేఁడు ముదమొప్పఁగఁ బ్రేమను సిద్ధిచెందియున్
మిక్కుటమైనలోకమున మేల్మి పదార్థ మనీషిభావమున్
జెక్కెడువాఁడు తద్ధిత విశేషముగా ఫలముం దలంపకన్
జొక్కపు భక్తిఁ దానెపుడుఁ జొక్కి యొనర్చిన మేలుకార్యముల్.

ఎప్పుడుగాని కామినుల నెంచియునైన, ధనప్రలోభతం
జొప్పడియైన, నాస్తికులఁ జూచియునైనఁ, దదీయగోష్ఠిలో
నెప్పనినైనఁ దద్విషయమేర్పడఁ బల్కు వినంగరాదు; నీ
వెప్పుడు దంభముం బొగరు నీఁగుమ తామసవృత్తిఁ జెందకన్.

అతని కర్పణముగ నఖిలాచరణము
లలవడంగల్గి కామ క్రోధాభిమాన
గర్వముల బ్రహ్మమందునఁ గలిగి తామ
రాకుపై నీరువలెఁ జేరి యంటుకొనకు. ౩౫

త్రివిధ రూపభేద మవుచును నిత్యదా
స్యమును, నిత్య కాంతయందు భజన
రూపమైన ప్రేమ యేఁపుమీఱఁగ నేర్వ
వలయు నొంటి నుండు భక్తజనుఁడు. ౩౬

ఏకాన్త వాసియై తా
నాకంఠ నిరోధఫుల్లదతి రోమాశ్రు
ప్రాకట్య పరస్పరస
ల్లోకన సల్లాపనముల లోకము మనుచున్. ౩౭

అట్టివారు జనాళిని, నవనిఁ, దమ్ముఁ
బావనము చేయుచున్నారు పరమభక్తిఁ;
దీర్థములు దివ్యములుగాను దెలియఁగలరు
మంచి కర్మంబులన్నింట మించినవిగ. ౩౮

శాస్త్రములనెల్ల సచ్ఛాస్త్ర సంచయముగఁ
దారు సేతురు తన్మయత్వమునఁ జేసి;
వారు నివసించుదేశంబు వన్నెకెక్కు;
వారు వచియింప వేదముల్ పరిఢవిల్లు. ౩౯

నిండినసంతసానఁ, గడు నృత్యవిధాన సనాథగా వియ
న్మండలమందుఁ బిత్రు సురమండలముం భువనంబునుఙ్‌సము
ద్దండమహత్త్వ సంపదలఁ దద్దయుఁ బొందు దు; రెడ్డివారికు
చ్చండకులాతిరూపధనజాతివచోరుక్రియాదిభేదముల్. ౪౦

అవి యన్నియు దేవునివే
యవుఁగానఁ దథావిధంబులౌ వానిన తా
మవుదురె తగులుకొనఙ్? సం
భవమున కివి కారణాలు భద్రాపేషన్. ౪౧

దేవునిఁగూర్చి వాదమును దెచ్చికొనఙ్‌వల; దద్ది గొప్ప దై
పోవును పావకాశముగఁ, బొల్పుగనౌ నియతంబులేకయే;
భూవినుతోరుశాస్త్రములఁ బొంది పఠించి తదుక్త కర్మలఙ్
బ్రావఁగఁ జేయఁగా వలయు భక్తిని రక్తిని యుక్తి నెంతయున్. ౪౨

కాలము మారిఁబుచ్చకు; సుఖంబును, దుఃఖము, లోభ, మోహముల్
గ్రాలఁగ వాని నేఁచుటకుఁ గాలము వచ్చును; సత్య, శౌచ, స
ల్లాలన, సాధుపోషణ, సదాస్తికతా, మహనీయవిత్త్వ, హిం
సాలసతావిభేత్స, మహిమాదులఁ జెందఁగఁ బాడి యేరికిన్. ౪౩

నియతిఙ్‌నిశ్చలుఁడై, నిరంజనుఁడునై, నిష్కోపుఁడై, నిర్వికా
ల్ప యతాత్ముండును నై, జపింపఁదగు నెల్లప్డుఙ్ బర బ్రహ్మముఙ్
నయమొప్పఙ్ హృదయాంతరాళమున నానందింపఁగా నాతఁ దే
దయతో నాతని రూపముం దెలుపుఁ దద్వస్తుజ్ఞతల్ గల్గెడిన్. ౪౪

నిజమై నిర్గుణమైన ప్రేమవెలయుఙ్ శ్రేష్ఠత్వముంబొల్చి, తా
విజయోత్కర్షత నన్నిటింగొను సదా భేదైక బ్రహ్మంబునై
యజ, పూజా, గుణవిత్త్వ, రూప, మననా, హ్లాదైక, దా, స్యాత్మ వే
ద, జప, స్నేహజ, వత్సలత్వ, ప్రియకాంతారూప కాసక్తులన్.

జనముల్ వేవిధవాక్యముల్ పలుకనీ, సత్యంబు నిర్భీకస
ర్వనియోజ్యాత్మక సమ్మతం బిది కుమార, వ్యాస, శాండిల్య, గ
ర్గ, నిరాకార, శుకో, ద్ధవా, రుణి, ఫణిప్రవ్యోక్త్ర, బల్యాంజనే
య నిరాలంబ విభీషణాది భగవద్ధ్యానాత్మ కాఖ్యాతమై. ౪౭

ఎపుడీ నారద వాక్యవాసు కథనంబెప్డున్ మహాశ్రద్ధతో
సవిశేషాదరమొప్ప నమ్మి నపసిన్ సంధించు శ్రేష్ఠాప్తి, భ
క్తి వియుక్తుండయి ప్రేష్ఠముం బడయు, నెంతే సద్ది తద్దివ్య హృ
న్మహ వనాహ్లాద విధా సమార్జిత మహోల్లానందాత్మకంబై తగున్.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

లోభమునఁ జెడిపోయిన లోభిఁగూర్చి
కథనముం జేతు నది పూర్వ గాథగాఁగ
నలరు నాషాఢభూతి సమ్యక్ప్రధాన
కంబు రుచిరంబు పదబంధురంబు డంబు. ౪౮

---

తొలి యొక పట్టణంబునను దొడ్డమనుష్యుఁ డొకండుదారుఁడై
లలితవిభూతితో వెలసె లంబభుజుండను నామధేయుఁ డు
జ్జ్వలమహనీయ దివ్యభవపాదజలేరుహభక్తిమీఱఁగా
సలలితధర్మయుక్తి వరసాధునికాయనుతోన్నతుండునై. ౪౯

కుటిలభుజుండునాఁ గనొక కూరిమితమ్ముఁడు వాని భక్తితో
నటమటలేక కొల్చుచలరారెను; నిద్దఱు ధర్మయుక్తిపై
నటమెలగంగ నొక్క కుటిలాత్మకుఁ డాసదసద్వివేకులన్
దటుకునఁ జేరి లాలనలఁ దారసిలంగనుఁ జేసె నెంతయున్. ౫౦

గడెగడె కొతఁ డాపురుషకారులు గోరు సమస్తవస్తువుల్
వడిఁదగఁ దెచ్చుచున్ మెలఁకువన్ మెలఁగెన్ ధనసంచయేచ్ఛతోఁ
దడవక వారలాతఁడు వృథా పరితోషణముల్ గడిందియై
నెడనెడఁ జేయునంచు మదినెంచిరి; లంబ భుజుండ దెంతయున్.

అతనిని నాపు రాధిపతి కంచిత వృత్తిని భృత్యకార్యముల్
హితమతిఁ జేయనంపిన నహీనధనాధిపుఁడైన పార్థివుం
డతనిని గౌరవించుచు ననాదృతి వీరల నెంచకుండె సం
తతము విరోధమానసుఁడునై యహితప్రతిభాషణుండునై. ౫౨

పురపతి క్రోధభావమును బూనఁగ లంబభుజుండు తమ్మునిన్
సరఁగునఁజేరి పార్థివుఁడు చాలఁగ భృత్యుని పూజలందుచున్
గరము వెలుంగ నాతని సుఖంబుగఁ బెంచుచుఁ బూజ్యులైన యి
ద్దఱమనబోటివార్ల విడెఁ దద్దయు దుష్టప్రబోధితుండునై. ౫౩

అనియని ఖిన్నుఁడై వగవ నాతనిఁగాంచి యనుంగుఁ దమ్ముఁడే
చినవగఁబూని, "మీఱినది చెందఁగఁబూన విచార మెంతయున్
బనివడదేమి లాభమిఁకఁ? బాయని దుర్వ్యథఁ బొందకూడ" దం
చనుచును బుద్ధిసెప్పె నతఁడంతట నాతని పల్కుకుబ్బుచున్. ౫౪

నీ వచనంబు నిక్క మవినీతిని దూరవిచారదూరమై
దైవముతోడు లేనియెడఁ దద్దయునన్నియు నిష్ఫలంబులౌఁ
గావుననేమి యేడ్చినను? గాంచఁగ నౌనె! నృపాంకపీఠ సం
భావవచోవిజృంభణ సుపాకమహత్తర లక్ష్మి యెంతయున్. ౫౫

నలినే నొక్కఁడఁగాను ధూర్తువలనన్ సన్న్యాసియున్ మేషయు
గ్మలితో దగ్గరణంబుచే నొగిసృగాలంబున్ ధనప్రాణముల్
గలుగన్లేక తపించిరెంతయును దుఃఖం బొందుచున్ ముందుగాఁ
గలుగంబోయెడి కష్టముల్ గనక సత్కార్మాపనోదక్రియన్. ౫౬

సావధానుండవగుము సద్యస్సుధాంశు
కిరణవిస్తరమలయజ కింశుకసుమ
సద్గుళుచ్ఛమరంద సమ్యగ్విధాన
భావమానుండు నౌచు నీభవ్యకథను. ౫౭

—♦ ఆషాఢ భూతి ♦—

దేవశర్మాభిధానుండు తీర్థసేవ
నాపరుండును సన్న్యాసి తాపదూరుఁ
డతులలోభాష చేతస్కుఁడయ్యు వీత
స్పృహునిఁబోలుచు జనముల సేమమరయు. ౫౮

జనుల మనంబులుందనియ సాధుసమంజసరీతిఁ దత్త్వముల్
పనివడిఁజెప్పుచుండుఁ దనివాఱెడి సంతసమొప్పఁబౌరులున్
జనుదురు తత్కథాశ్రవణసారకుతూహలచిత్తవృత్తులై
జనులు తమంతతామిడెడి సాదరణైక ఫలంబులందుచున్. ౫౯

జనునుతుఁ డాతపస్వి ధనసంచయదూరవిశేషచిత్తసం
జనితునిరీ త్యనాదరణసంయుతసన్ముఖమందహాసుఁడై
కని తదనుగ్రహార్థమునుగా ధనమందుచు నుండెఁ బెక్కు హా
యనదినమాససంగ్రహణమైనధనం బొక బొంత నింపుచున్. ౬౦

ఆబొంతన్ ధనమంతయున్ బదిలమై యాద్యంతముంగుట్టి యొ
ప్పౌబాసల్ జనకర్ణపేయములు నుద్యన్మోక్షధర్మంబులున్
బ్రాఁబల్కుల్ ఘనమంత్రలక్షణములున్ భవ్యంబుగాఁ జెప్పుచున్
దాఁబుణ్యాకృతిమీఱ దివ్యతముఁడై తారళ్యవిస్తారియై. ౬౧

అతఁడటుఁ గర్ణపేయముగ నస్మరసోత్కట మోక్షధర్మముల్
తతమధురప్రకారముగఁ దన్మయతం దెలుపంగఁ దస్కరుం

డతనికిఁ బ్రేమవుట్టఁగ జనాంతమునందుననున్న మస్కరిన్
వితతమృదూక్తిఁజూచె ధనవిహ్వలతన్ దగఁ దస్కరింపఁగన్.

ఇటు దినహాయనంబులును నేఁగుచు నుండెనుగాని మాయచేఁ
దటుకునఁ దస్కరించుటకుఁ దద్దయు వేళె నెపంబులేక యా
కుటిలుఁడు దండవత్ప్రణమకోటినిఁ దెల్పుచు భూతలంబునన్
నిటలము సోఁక మ్రొక్కలిడి నిల్చెను నచ్చట నొక్క ప్రక్కనన్.

ముకుళితహస్తయుగ్ముఁడయి మోమొకకొంచెము వంచి విన్ననై
చకితమనస్కుఁడై యొదిగి సత్వరతం బ్రణమిల్లి యాతఁ డా
ప్రకటములైన ధర్మముల భవ్యతరంబుగ నాలకింపుచున్
నికటమునందునన్ నిలిచి నిర్మలతన్ గనుపించుచున్‌వడిన్. ౬౪

మోక్షధర్మంబుల నీక్షించి యీక్షించి
తన్మయుండై చెందుఁ దకమికలను
దూరితతారళ్యసారనేత్రుం డౌచు
ధర్మసంశయమునఁ దగులుఁ గొంత
ధర్మశాస్త్రార్థసంతతి విశారదురీతిఁ
దలయూఁచి తలయూఁచి తారసిల్లుఁ
దత్రత్యజనరవాంతరవిముఖుం డౌచు
సీత్కారముగ నాఁపఁ జెంగలించు

నిర్భరానంద వివశత నిశ్చలమతిఁ
బోలి బాష్పనిమీలితపులకితుఁ డయి
యతఁ డుపన్యాసమును ముగియంగ నతని
దాఁటి మ్రొక్కుచుఁ దాళవృంతమున విసరె. ౬౫

"బడలియున్నారు స్వాములు ప్రజలతోడ
నింత సేఁ పుండి సద్గోష్టిఁ; గొంత సేఁపు
మీర లెడనుండుఁ డిఁక భిక్షమించువఱకు
మరల రండని పొండ"ని మందలించె. ౬౬

అతఁ డవ్వారినిఁ బాఱఁదోలి మిగులన్ హాయిందగం గూర్పఁగా
నతఁ డయ్యోగియుఁగాంచి యాతనిని "నయ్యా! మీర లెవ్వారలా?
తతభక్తిన్ మముఁ దృప్తి సేసెదరు, బోధల్ వించు నిచ్చోటరాఁ
గతమేమీ?" యని ప్రశ్న సేయఁ గుటిలగ్రామంబు సెప్పన్ వడిన్.

"అయ్యా! స్వామి, మహాప్రసాదమల నేనాషాఢభూతిన్ గరం
బయ్యా! గుప్తమనన్యసాధ్యమగు నర్థాపేక్షమై మిమ్ము నే
నెయ్యంబొప్పఁగఁ బూజ సేయ నిట నెంతేవచ్చితిన్ నాకు మీ
రయ్యల్ శిష్యునిఁ గాఁగ నెంచుఁ డిది సిద్ధాంతంబు నాకెంతయున్".

అనవుడు నప్పారాశరి
ఘనసంతోషమున నట్ల కానిమ్మనియెన్
వినయవిశేషభయాదుల
మునుకొని శుశ్రూషఁ దృప్తిఁ బొందఁగఁ దనుపన్. ౬౭

ఆతఁడిఁ డక్కాలాఁడు వినయాతిభయాధికభక్తి మీఱఁగా
నాతనియంతరంగముఁ బ్రియంబున సంతసమందఁదృప్తిగాఁ
జేఁత యొసంగఁ జేయుచును, జెంత వసించెను దేశదేశముల్
చూత మటంచు నాయతికిఁ జూడఁగ నమ్మక మొప్ప నెంతయున్.

వారిరువురు నొక్కటినొక
దారింబోనయ్యుగఁ డక్కదారి యతీంద్రుం
దాఱియు సత్వరముగ ని
ట్లారభటిన్ వినయరససమాదృతిమీఱన్. ౬౮

"స్వామీ! నిన్నఁటిరాత్రిఁ బండినగృహప్రాప్తంబునైయెప్పనీ
ధూమోత్కృష్టతృణంబు నావసనమందుం జేరె నద్దాని ను
ద్ధామంబైనమనోవ్యథన్ దెలియకన్ దక్కించితిన్ గామసం
క్రామంబైనను వేఱువారితృణమైనన్ బొందఁగావచ్చునే!". ౭౨

"ద్రుతగతిఁబోయి యాతృణపుఁదుంపర నాగృహవాసి యైనయా
యతివకు నిచ్చివచ్చెదను," నంచని కొండొకదూరమేఁగి నీ
త తృణము దారిలో విడచి తద్దయు నచ్చట నొక్క చక్కఁ గొం
తతడవు దారినుండి సతతంబును సజ్జనుబోలి వచ్చినన్. ౭౩

అరుదేరం గమనంబుడీలుపరుపన్ హర్మ్యాందవీక్షించి తొం
దరఁ గర్మందియు నాతఁ డెంతయును వీతగ్లాని విశ్వాసపా
త్రరతుండం చవిగీతసచ్చరితసందర్భుం డటంచెంచి తాఁ
జిరసంపాదితవిత్తవృత్తమును నిచ్చెన్ బొంతనెత్తన్వడిన్. ౭౪

"వార్ధకంబున హీనసత్వమున నుంటఁ
జేసి యీకప్పుకొనుబొంత మోసికొనుచుఁ
బోవనంజనిడఁ బదిలముగను దెమ్ము,"
అంచు నతఁ డిచ్చె నాబొంత నాతనికిని. ౭౫

"స్వామి! మహాప్రసాదమ"ని సంతసయుక్తమనంబుతోడ నా
స్వామికి వందనంబు సలుపన్ వినయాతివివేకశీలతన్
ప్రేమ ముఖస్తుతుల్ సలుపఁ బ్రేలుచు నమ్రతఁ జూపుచున్ మహో
ద్ధామ వనాటవృత్తినిసతంబును జేయుచునుండెఁ ధూర్తుఁడున్. ౭౬

కపటోపాయసమర్థుఁ డప్రతికళాకౌటిల్యధుర్యుండు సం
తపనైకప్రవిమానసుం డగుచు బొంతన్ మోసికొంచున్ మహా
చపలత్వంబునఁ బెచ్చుహెచ్చురికతోఁ జల్పున్ సపర్యాళి న
త్యుపయోగుండయి హెచ్చు నచ్చికముఁగా నొప్పించెనా డెంబులన్.

—♦ ఉప కథ ♦—

ఒకదినమందు సూర్యుఁడు మహోన్నతహస్త సహస్రఖండిత
ప్రకుపిత రక్తసిక్తతనుభాసితహీనప్రతాపవైరివం
చకుఁడగు కార్తవీర్యుని నెసంగుచుఁ బశ్చిమదిక్కుఁదోఁచ న
త్యకలుషితాంతరంగుఁడు జలాశయముంగని సంధ్యవార్చెఁ గొం
కక యటఁ గావితాల్పు తతకార్యవిలోలసమాధిఁ బూనుచున్. ౭౮

ఆతఱి మేషయుగ్మము మహత్తరయుద్ధముఁ జేయఁబూన సం
జాతవిశేషరోషమున శైలములుం బ్రతిఘోష లీనెఁ బె
ల్లై త్రుటిలోనఁ దాఁకుడులియంగఁ బెడిల్లని డీకొనంగ నం
దేతగులంగ రక్త మొగి నించుక కాఱి కఱుళ్లు గట్టినన్. ౭౯

అంతనితాంతకౌతుక మనంతము వింత లొనర్ప ఫేరవం
బెంతయు నల్ల పేరుడుఁ బరీక్షణ సేసియు మాంసఖండ సం
క్రాంతమనంబుతోఁ బలలఖండములం చెదనెంచి యెంచె నే
కాంతము మేషయుద్ధమునఁ గాఱినదంచు గణింప కెంతయున్.

అతిమాయావియు వంచకం బదియ యుధ్యన్మేషమధ్యంబటం
చతిలోభాపహృతాత్మయై తెలియకన్ హర్వొంద నందుండుసం
తతరక్తార్ద్రవిఖండముల్ దినుచు నుండన్ వెన్కకుం బోయి యా
గతరోషానలరంహదీడురణకోద్ఘాతంబునం జచ్చినన్. ౮౧

ఆ సన్న్యాసియు, “జంబుకంబుగతి నాహా! లోభముత్కృష్టమై
గాసింజెందఁగఁ జేసె నేరికి నిదే కాదే! మహాదుర్గతిన్
వాసింజెందఁగఁ జేయు”నంచు మదిలోఁ బల్మారు నగ్గించి తా
నీసుం జెందుచుఁ జేరెఁ దీరమునొగిన్ హీనప్రభావంబునన్. ౮౨

ఆపరివ్రాజ కోత్తముండరసి దాని
మాంస లోభంబు క్రోష్టువు మడియఁజేసె

నేరికింగాని గుణముల నెసఁగు లోభ
మునకు నెక్కుడు లోకంబునను గలుగదు. ౮౩

అనుచుఁ జింతించి తీరంబు నలఁతినెక్కి
శిష్యునింగానకతఁ 'డౌహో! శిష్య', యనుచుఁ
బెద్దయెలుఁగెత్తి దిగ్భ్రమఁ బిలిచిపిలిచి
సంజప్రొద్దు వెలుంగున సత్వరముగ. ౮౪

చూపుమేర దూరంబుగఁ జూచు చతఁడు
పాఱఁజూచుచు మార్గస్థపాంథ వితతిఁ
గాంచి యెలుఁగెత్తివారితోఁ "గాంచినార?
యంగమచ్చము బొంత యెసంగువాని". ౮౫

అనుచు నడిగియు నడిగియు నంతనాల్గు
ప్రక్కలను బాఱిపాఱియుఁ బరఁగ వెదకి
వెదకి వేసరి తన్నావిభీతకరిను
డటుప్రతారించె నని యెంచె నాత్మలోన. ౮౬

ఆషాఢభూతిచే నే
రోషభ్రూముఖ విఖండ రుధిరముఁ దినఁగా
శోషించిన ఫేరవమును
మేషద్వంద్వంబుచేతఁ మిడుగఁగవలసెన్. ౮౭

ఇఁకనేఁ జేసెడి కార్యమెద్ది తొలినే నిన్నిచు విశ్వాస పా
త్రకుఁడం చెంచితిఁ జేర్చితిన్ దెలియకన్ దంత్రంబు, మున్నేనుగా
నక పోపొమ్మని చెప్పియున్న నగునే నాకిట్టి కష్టంబులున్
గకమర్త్యుల్ భువిలోన నమ్మికయిడంగాఁ గార్యముల్ సేతురే. ౮౮

అని నానావిధ యోజనాసరణి సన్న్యాసి ప్రవాచ్యుండునై
చనెఁ దావచ్చిన దారిఁ బట్టి యనుచున్ జర్చించెఁ దాలంబహ.

స్త నరుండున్ గుటిల ప్రరోధితుఁ డవిశ్వాసుండునై పూనిత
మ్మునితోఁ జెప్పెను లోభముం బొరయకన్ పూతాత్మతన్ వర్తిలన్.

కుటిలభుజుండు లంబభుజుకూరిమితమ్ముఁ డదెట్టివారికెం
తటిగుణికైన వచ్చును వృథావ్యథ దుఃఖప్రమాదముల్ నెఱిన్
గుటిలచటూక్తి లోఁబడి వికుంఠమహాత్ములుగూడ మ్రందగాఁ
నటమటలొందుదుర్భువిని నారయ నీవిఁక యెంతవారిలోన్. ౯౦

చేయఁదలఁచినకార్యము సేయుమింక
నూరక వినాశ హేతువు నొందకుండ,
దానికినిఁ బ్రతిహేతువుఁ బూనిచేయు"
మనుచుఁ జెప్పఁగ సంతసం బనుకరింప. ౯౧

ఆతనినిఁ గౌఁగలించుక యర్థసంగ్ర
హణము నందునఁ గార్యంబు నరయుచుండె
సంతతమ్మును దమ్మునిసాధు మంత్ర
పదవి నొందుచు నాతఁడు ప్రాభవమున. ౯౨

## — ఫల శ్రుతి —

ఈచిన్నికథను చదివిన
రేచిన్నిమోమునం ధరించినదొరయున్
గాచును మినుమానికరేఁ
గాచెడిదొరమూఁకముగను గవితాశైలిన్. ౯౩

దనుజవిదారణా పరమదాంతగణావళిపోషణా భ్రమ
ఘ్నన శరధారణా వివిధతత్త్వవిచారణ పాపవారణా
మునిజనతోషకారణ సమున్నతసంకటపారణా సరి
ద్వనజనలోకచారణ సదామృదుభాషణ మోహశోషణా. ౯౪

ఝుం శాసన ఖండన
ఖర దనుజపరంపర ప్రకంపనశర సం
భరణ మునిశరణ కరుణా
కర హృదయారామరామ కలుషవిరామా. [illegible]

గద్యము. ఇది శ్రీరామచంద్ర చరణారవింద వందమాన మానసేందిందిర మహావైభవ కొప్పుకొండ గురుస్వామ్యాఖ్య తనూభవ సుజన విధేయ వేంకట సుబ్బరాఘవ నామధేయ విరచితంబైన నారదభక్తి సూత్రాంధ్రీకరణంబును, నీతి చంద్రికాంతర్గతాషాఢభూతి కధా పద్య సంవిధానంబును సంపూర్ణము.

---

SARVAMADHURAMU (Modern Poetry - Telugu)

*By*

Vidwan K. V. Subbaraghava Kavi, B. A., L. T., B.Sc., P. O. L.

*Copyright.*] [*Price Rs 0-12-0*

**THE JUPITER TRADING COMPANY,**

*Publishers.*

**174, Rasappa Chetty St., P. T., MADRAS.**